VISALAANDHRA VIJAYAWADA Phone No. 278

1 పేజీలు ఒక అణా రిజిష్టర్డు నెం A 19

**మెండే ఫ్రాన్సు రాజీనామాకు ఫ్రెంచి మంత్రి వర్గం ఆమోదం**

పారిస్, మే 25

ఫ్రెంచి మంత్రివర్గ సభ్యుడైన మెండేఫ్రాన్స్ రాజీనామాను ప్రభుత్వం అంగీకరించినట్లు నేడు గజెట్‌లో ప్రకటించబడింది. ఆస్ట్రియా సమస్యపై మంత్రివర్గంలో విభేదించి మెండేఫ్రాన్స్ బుధవారం నాడు రాజీనామా దాఖలు చేశారు.

# విశాలాంధ్ర

సంపుటి 5 ★ విజయవాడ: శనివారం మే 26, 1956 ★ సంచిక 42

**పాకిస్తాన్ మనకివ్వవలసిన బాకీలో దమ్మిడీకూడా వసూలు కాలేదట**

న్యూఢిల్లీ, మే 25

దేశ విభజన సమయంలో పాకిస్తాన్ మనకు బాకీ పడిన 80 కోట్ల రూపాయలలో ఒక్క దమ్మిడీకూడా ఇంతవరకూ వసూలు కాలేదని రెవెన్యూ బిల్ శాఖల మంత్రి శ్రీ యం. సి. షా నేడు లోక్‌సభ ప్రశ్నోత్తరాల సమయంలో చెప్పారు.

# "వర్ణవ్యవస్థ, అస్పృశ్యతలపై బుద్ధుని సమరం పూర్తికాలేదు"

## ఢిల్లీ రామలీలా మైదానంలో జరిగిన గొప్ప బహిరంగసభలో ఉపరాష్ట్రపతి డాక్టర్ రాధాకృష్ణ ఉద్ఘాటన

### బుద్ధుని సందేశం ఈనాటికీ మానవులను ఆకర్షిస్తూనే వుందని రాష్ట్రపతి అభిభాషణ

***

### చైనా, జపాన్, బర్మా తదితర ఆసియా దేశాల ప్రధాన మంత్రులనుండి సందేశాలు

న్యూఢిల్లీ, మే 24

వర్ణవ్యవస్థకూ, అస్పృశ్యతకూ విరుద్ధంగా 25 వందల సంవత్సరాలక్రితం బుద్ధుడు ప్రారంభించిన మహోద్యమం నేటికీ పూర్తికానేలేదని రామలీలా మైదానంలో జరిగిన బ్రహ్మాండమైన సభలో ఉపరాష్ట్రపతి శ్రీ రాధాకృష్ణ ప్రసంగించారు.

గౌతమ బుద్ధుని 2500 నుపరి నిర్వాణ జయంత్యుత్సవాలు నేడు భారత రాజధాని న్యూఢిల్లీలో పెద్ద సమారోహంతో జరపబడినాయి. రాష్ట్రపతి శ్రీ రాజేంద్ర ప్రసాద్ అధ్యక్షతన నగరంలో జరిగిన బ్రహ్మాండమైన సభలో ఉపరాష్ట్రపతి శ్రీ రాధాకృష్ణ, ప్రధాని నెహ్రూలు ప్రజలనుద్దేశిస్తూ గౌతమ బుద్ధుని దివ్య సందేశాన్ని కార్యరూపంలో పెట్టవలసిందిగా విజ్ఞప్తి చేశారు.

అనేక ఆసియాదేశాల ప్రధాన మంత్రులు పంపిన సందేశాలు సభలో చదివి వినిపించారు.

ఈ మహోత్సవాలు బుద్ధుని సందేశం దిగ్దిగంతాలకు వ్యాపించి, ప్రపంచ శాంతికి దోహదం చేయాలని ఆకాంక్షిస్తూ చైనా, జపాన్, బర్మా, సింహళం, ఇండోనేషియా, తాయిలాండ్, కంబోడియా, లావోస్ ప్రధానులు సందేశాలు పంపారు.

సభాధ్యక్షులు శ్రీ రాజేంద్ర ప్రసాద్ ప్రసంగిస్తూ "నిర్వర్ణీకరణ గూర్చి వివిధ దేశాలవారు చేస్తున్న ప్రయత్నాలు సఫలం కావాలనీ, బుద్ధుని వుద్దేశాలూ, ఆశయాలనీ ఆదర్శాలనూ ప్రపంచం నిరుపయోగకరమైనవిగా భావించడం లేదని నిరూపించాలనీ అన్నారు.

ఆయన ఇంకా ఇల్లా అన్నారు.

"ఈ 2500 సంవత్సరాలలో ఎన్నెన్నో మార్పులు వచ్చినా, పరిస్థితులు మారినా, శాంతి, సహనాల ఆవశ్యకతను గురించి బుద్ధుడు చెప్పిన సందేశం నేటికీ మానవుల్ని ఆకర్షిస్తూనేవుంది.

దౌర్జన్యం వలన దౌర్జన్యం సమయదనీ, శాంతి, సౌహార్దాలే దానిని ఓడించగలవనీ బుద్ధుని విశ్వాసం.

"నేడు మానవుడు ఒక వైపున ఆధ్యాత్మిక సుఖసాధనాల నడంతంగా తన చేతిలో పెట్టుకోగలిగాడు. రెండో వైపున అనంత విధ్వంసకర శక్తుల్ని చేతిలోట్టు కొన్నాడు. నేటి ఘర్షణలకు, కలహాలకు మూలం ఇదే. నేడు బుద్ధుని సందేశాలను అనుసరించగలిగితే యుద్ధాలు అంతరిస్తాయి. శాంతి సౌభాగ్యాలను అనుభవిస్తారు.

"మనకు ఎన్నో బంగారుతలుపున్నా బుద్ధుని ప్రవచనాల ననుసరించి మన జాతీయాంతర్జాతీయ విధానాలను సరిదిద్దుకోవాలని ప్రయత్నిస్తున్నాం. కిలింగ యుద్ధానంతరం నా తరం మనకు వ్యాకోచకు డు మాపిన వైతిక బలాన్ని ప్రదర్శించగలిగితే మనకూ కలుగుతుందనే ఆశపడుతున్నాం. శాంతి కాముకములయిన దేశాలన్నీ ఈ ఆదర్శముకే అనుసరించి తమ రాజకీయ విధానాన్ని సరిదిద్దుకోవడం అవసరం.

"నేడు నిర్వర్ణీకరణపై వివిధ దేశాలు చేస్తున్న ప్రయత్నాలు సఫలం కావాలనీ ఆశిస్తున్నాను. బుద్ధుని ఉపదేశాలూ, అశోకుని ఆదర్శాలూ ప్రపంచంచేత నేటికీ గౌరవించబడుతున్నాయని నిరూపిద్దాం."

#### వర్ణవ్యవస్థపై బుద్ధుని తిరుగుబాటు

శ్రీ రాధాకృష్ణ సభలో ప్రసంగిస్తూ, బుద్ధుడు అస్పృశ్యతకూ, వర్ణవ్యవస్థకూ వ్యతిరేకంగా తిరుగుబాటు చేశాడనీ, ఆయన మరణించి నేటికి 2500 వందల ఏళ్ళు జరిగిపోయినా ఆ పని యింకా పూర్తికానేలేదనీ అన్నారు.

ఆయన ఇంకా ఇల్లా అన్నారు:

"బుద్ధుని ఉపదేశాలను సక్రమంగా మనం అమలుజరపాలి. బుద్ధుడు వర్ణవ్యవస్థకూ, అస్పృశ్యతకూ వ్యతిరేకించాడు. నేటికీ మనలో వర్ణాలూ, అస్పృశ్యతా అలానే వున్నాయి.

"ఆయన బోధనలు అనుసరించకుండా బుద్ధుడు గొప్పవాడని చెప్పుకొంటే చాలదు.

"మహాపురుషులు పుట్టినందుచేత ఏదేశమూ మహత్తరం కాదు. మహాపురుషు లుపదేశించిన మార్గాలను అనుసరించేటందుకు మనం చేసే ప్రయత్నాలరుబట్టే మన గొప్పదనం వుంటుంది. మనదేశం గొప్పది కావాలంటే మనకు అనూచానంగా వస్తున్న మహాదర్శాలను మనం ఆచరణలో పెట్టాలి.

"బుద్ధుడు పంచశీలాలను ఆదేశించాడు. వాటిని మనం పట్టించుకొంటున్నామా? వాటిని అంగీకరించినవాడు తప్పు మనం విజ్ఞానవంతులం అనిపించుకోలేము.

"పంచశీల మనకే కాదు. ప్రపంచానికే నైతిక సూత్రాలయ్యాయి ప్రపంచంలో సుస్థిరశాంతిని స్థాపించాలంటే పంచశీలాలు పునాదిగా మన విధానాలను నిర్మాణించుకోవాలి.

#### నెహ్రూ ఉపన్యాసం

నిరర్థకములయిన మూఢాచారాలూ, మూఢనమ్మకాలూ, మత ద్వేషాలూ, వర్గవిద్వేషాలనుంచి తప్పుకొని బయట పడేటందుకై బుద్ధుడు బోధించిన జీవిత విధానాలను అర్థంచేసుకొని ఆచరణలో పెట్టవలసిందిగా ప్రధాని నెహ్రూ రామలీలా మైదానంలో జరిగిన నేటి సభలో ప్రసంగించారు.

ఆయనలా ఇల్లా అన్నారు:

"గౌతమ బుద్ధుడు దేవుడు గాడు. దేవతా కాదు. మానవమాత్రుడే. నేటికీ మన ప్రజలలో అనేక సంఖ్యాయలు ఆచరిస్తున్న వర్ణవిద్వేషాలకు, మూఢాచారాలకు వ్యతిరేకంగా ఆ నాడే బుద్ధుడు పోరాడాడు. మన పాత పద్ధతులను పోరాడేటప్పుడు బుద్ధుడు పడికించిన జీవిత విధానాలను మనం ఆచరణలో పెట్టాలి."

మధురై, మే 24

మైసూరు లజిస్లేటివ్ కౌన్సిల్ అధ్యక్షుడు శ్రీ ఎం. శ్రీ. భాష్యం ఈనాటి రాత్రి 8 15 గంటలకు దివంగతులయ్యారు.

### కొలంబోలో బుద్ధ జయంతి

కొలంబో, మే 24

సంబుద్ధ జయంత్యుత్సవాల సందర్భంలో కొలంబోలోని స్వాతంత్ర్య మైదానంలో బ్రహ్మాండమైన సభ జరిగింది. సభకు ఇరవై నలభందికి పైగా ప్రజలువచ్చారు. సభ జరుగుతున్నంతసేపూ వర్షంకొట్టి కురుస్తున్నా ప్రజ కదలలేదు.

జపాన్ దేశపు బౌద్ధ సమాఖ్య అధ్యక్షుడు కోషో ఓతానీ, బర్మా, తాయిలాండ్‌లనుంచి సంఘరాజులు (బౌద్ధ మతాచార్యు నాయకు లు), సింహళ ప్రధాని బండారునాయకే సింహళంలోని అసిగిరియా, మూలవత్తే విహారాలనుంచి ప్రధానాచార్యులు, ఢిల్లీలోని రామకృష్ణ ముతాధిపతి స్వామీ రఘువాధానంద, ఆంగ్లికన్ బిషపు లార్డ్ సాన్ డెమెల్ మొదలయినవారు సభలో ప్రసంగించారు.

## రంగూన్‌లో బుద్ధజయంతి

### ప్రపంచశాంతి పెగోడాలో లక్షలమంది పూజార్చన

రంగూన్, మే 24

బర్మా అంతటా అసంఖ్యాకంగా వున్న బౌద్ధ దేవాలయాలలో నేడు దీపారాధనలు, ఉత్సవాలూ పెద్దఎత్తున జరిగాయి. లక్షమంది ప్రజలు ఈఉత్సవాలలో పాల్గొన్నారు.

రంగూన్‌లోని శ్రీ మంగళే మైదానంలోని ప్రపంచశాంతి పెగోడాలో ఈ ఉత్సవాలు చాల పెద్ద ఎత్తున జరిగాయి. రంగేళ్లుగా ఈ పెగోడాలో ప్రపంచ బౌద్ధమహాసభ జరిగి ఈమధ్యనే ముగిసింది. ఈ పెగోడాలో పెద్దఎత్తున ఉత్సవాలు జరుగుతున్నాయి. ఉదయమునుంచీ నగరం అంతటినుంచీ భక్తులు ఈ పెగోడాకు ప్రవాహంమాదిరిగా వచ్చారు. ఈ ప్రదేశానికి ఎనిమిది మైళ్ళవరకూ యాత్రికుల ఒత్తిడివలన బస్లు వగైరాలు కదలలేని పరిస్థితి ఏర్పడింది.

మైదానంచుట్టునున్న గుహలలోని పెద్ద బుద్ధవిగ్రహానికి హారతులూ పూజలు చేశారు. భిక్షువులకు పురస్కారాలు చేశారు.

రంగూన్‌లో మంగళేవారంనుంచి అయిదురోజులు కార్యాలయాలన్నింటికీ సెలవులు ప్రకటించారు. నూడకి ద్రవ్యాల దుకాణాలు మూసివేయబడినాయి.

అనేకమంది ఖైదీలను విడుదల చేశారు. మరణ శిక్షలను యావజ్జీవ శిక్షలుగా మార్చారు.

ఈ అయిదురోజులూ జంతువధ నిషేధించబడింది. రంగూన్‌లోని భారతీయులు ఉత్సవాలలో చాల ఉత్సాహంతో పాల్గొన్నారు.

### లడఖ్ రాజధానిలో

లే (లడఖ్), మే 24

మూడు రోజులపాటు లడఖ్ రాజధాని లేహ్‌నగరంలో బుద్ధ జయంత్యుత్సవాలు జరుగుతాయి.

శంకర్ గుంపస్థ ఈ ఉత్సవాలు నేడు ప్రారంభిస్తుంది. లడఖ్ అంతటినుంచీ వేలమంది లామాలు ఉత్సవాలలో పాల్గొనడానికివచ్చారు.

## తూర్పు పాకిస్తాన్‌లో రాజకీయ సంక్షోభం

### గవర్నర్‌పాలన విధించబడే సూచన

ఢాకా, మే 24

తూర్పు బెంగాల్ శాసనసభ సమావేశాన్ని ముగించినట్లు గవర్నర్ ఫజల్ హక్ నేడు ప్రకటించారు.

రెండు రోజులక్రితం శాసనసభలో మంత్రివర్గం బడ్జెట్‌ను ప్రవేశపెట్టబోగా, స్పీకర్ అందుకు అనుమతి నిరాకరించారు. ఆ తర్వాత శాసనసభ సమావేశాన్ని నిరవధికంగా వాయిదా వేశారు. నేడు గవర్నర్ శాసనసభ సమావేశాన్ని ముగించినట్లు ప్రకటించారు.

ప్రస్తుతం అధికారంలోవున్న ఐక్య సంఘటన మంత్రివర్గం మే 31 తర్వాత పదవీ విరమణ చేస్తుందని, బడ్జెట్‌ని గవర్నర్ సర్టిఫైచేసి ప్రకటిస్తారని రాజకీయ పరిశీలకులు భావిస్తున్నారు. గవర్నర్ స్వయంగా పరిపాలనాధికారాన్ని స్వీకరించవచ్చునని, లేకపోతే, ప్రతిపక్ష నాయకుని మంత్రివర్గం నిర్మించవలసిందిగా కోరవచ్చునని తలపోస్తున్నారు.

పాకిస్తాన్ శాసనసభ ప్రతిపక్ష నాయకుడు సుహ్రావర్దీ నేడు ఫజల్ హక్‌ని కలుసుకున్నారు. సుహ్రావర్దీనే మంత్రివర్గం నిర్మించమని కోరవచ్చునని కొందరంటున్నారు.

సుహ్రావర్దీ ఇక్కడ కాంగ్రెస్ పార్టీతో, యునైటెడ్ ప్రొగ్రెసివ్ పార్టీతో, నిన్నజాతుల సమాఖ్యతో సమాలోచనలు జరిపారు. ఉపన్యాసి నియోజకవర్గాల సమస్యపై ఒప్పందం కుదిరితే, అవామీలీగ్‌ని బలపరుస్తామని ఆ పార్టీలవారంటున్నారట.

తూర్పు పాకిస్తాన్ అవామీలీగ్ కార్యవర్గం నేడు సమావేశమై నూతన మంత్రివర్గం నిర్మించవలసిందిగా ప్రతిపక్ష నాయకుని కోరాలని గవర్నర్‌కు విజ్ఞప్తి చేసింది.

ఐక్యసంఘటన మంత్రివర్గాన్ని బలపరిచేవారిలో తొమ్మిదిమంది తొలిక స్వతంత్రంగా వుంటామని, మంత్రివర్గాన్ని బలపరచబోమని ప్రకటించారు. వీరంతా ముఖ్యమంత్రి శ్రీ సర్కార్ పార్టీకి చెందినవారే.

### పశ్చిమ పాకిస్తాన్‌లో భద్రతా చట్టాల రద్దుకు నిర్ణయం

లాహోర్, మే 24

పశ్చిమ పాకిస్తాన్‌లో భద్రతా చట్టాలను రద్దుచేయడానికి ప్రభుత్వం నిశ్చయించినట్లు ముఖ్యమంత్రి డాక్టర్ ఖాన్ సాహెబ్ నేడు శాసనసభలో ప్రకటించారు. వివారణ లేకుండా ప్రజలను నిర్బంధించడానికి అధికారమిచ్చే చట్టాలను రద్దుచేస్తూ ఈ సమావేశంలోనే బిల్లు ప్రవేశపెడతామని డాక్టర్ ఖాన్ సాహెబ్ ప్రకటించినపుడు సభ్యులు హర్షధ్వానాలు చేశారు.

ఆయన ఇలా అన్నారు:

"ఇతరులు అభ్యంతరం చేసుకోడానికి వీలిచ్చే అధికారాలను మేము ఉంచుకోదలచలేదు. మా రాజకీయ ప్రతిపక్షంగాని, యితర ప్రజలుగాని, నిర్భీతిగా జీవించాలని మేము అభిప్రాయపడుతున్నాం.

"ప్రతి పౌరుడూ నిజమైన స్వేచ్ఛను అనుభవించాలి. మన దేశీయులు బానిసలుగా వుంచబడిన ఈ విశ్వాసాన్ని అర్థంచేసుకుంటారని, భద్రతాచట్టాలలోని అధికారాలు అవసరమయ్యే పనులు వారు చేయరని నమ్ముతున్నాం.

ఇండియా పాకిస్తాన్‌లలో చాల సంవత్సరాలుగా ఈ చట్టాలున్నాయి. ఉభయదేశాలలో పరిస్థితులు ఇంకా కుదుటపడలేదు. అయినప్పటికీ అన్ని రాష్ట్రాలలో ఈ శాసనాలు అవసరమని భావిస్తున్నారు. అయినప్పటికీ, మేము ఈ అధికారాలు నిర్బంధ పరుచుకున్నాం" అని ఆయన అన్నారు.

డాక్టర్ ఖాన్ సాహెబ్ ఈ బిల్లు తీసుకులున్నందుకు అవామీలీగ్, రిపబ్లికన్ పార్టీల వారు, స్వతంత్రులు ఆయన్ని ప్రశంసించగా, ముస్లిమ్‌లీగ్ సభ్యులెవ్వరూ మాట్లాడలేదు.

పాకిస్తాన్ పౌరుల ప్రాథమిక హక్కులను మార్చడానికి చేసుకోడానికి జపాన్ అంగీకరించింది.

### బౌద్ధ మతానికి ఆచార్య పీఠం

#### ఢిల్లీ యూనివర్సిటీలో నెలకొల్పడానికి ప్రభుత్వ నిర్ణయం

న్యూఢిల్లీ, మే 24

ఢిల్లీ విశ్వవిద్యాలయంలో బౌద్ధ మతానికి సంబంధించిన శాస్త్రాల అధ్యయనానికి ఒక ఆచార్యపీఠాన్ని నెలకొల్పడానికి ప్రభుత్వం నిశ్చయించుకున్నదని రాష్ట్రపతి రాజేంద్ర ప్రసాద్ నేడు ప్రకటించారు.

ఇక్కడ బుద్ధుని నిర్వాణ జయంతి ఉత్సవాల సందర్భంలో జరిగిన బహిరంగ సభలో రాష్ట్రపతి ప్రసంగిస్తూ ఈ విషయాన్ని ప్రకటించారు.

### నాగార్జునకొండవద్ద బుద్ధ ఉత్సవాలు

హైదరాబాద్, మే 24

ప్రఖ్యాత ఎల్లోరా గుహలవద్ద, నాగార్జునకొండవద్ద బుద్ధజయంతి ఉత్సవాలు ప్రత్యేకంగా జరుపబడ్డాయి.

నాగార్జునకొండవద్ద క్రీస్తుశకం ఒకటో శతాబ్దంలో ఆచార్య నాగార్జునుని అధ్యక్షతన స్థాపించబడిన బుద్ధ విశ్వవిద్యాలయం దేశ దేశాల్లో ప్రఖ్యాతి చెందింది.

ఎల్లోరాలోని చైత్య గుహవద్ద ఒక బహిరంగసభ జరిగింది. గుహలన్నింటినీ దీపాలతో అలంకరించారు.

గౌతమబుద్ధుని పరినిర్వాణజయంతి ఉత్సవాలను పురస్కరించుకొని హైదరాబాద్ ప్రభుత్వం 500 మంది ఖైదీలను విడుదల చేసింది.

## మహాబోధిక్రింద దేశదేశాల భిక్షుల ప్రార్థనలు

బుద్ధగయ, మే 24

గౌతముడు జన్మించినదీ, పరినిర్వాణం పొందినదీ, బుద్ధత్వం పొందినదీ వైశాఖపూర్ణిమనాడే. ఈరోజున బుద్ధగయలో మహోత్సవాలు జరపబడినాయి. శంఖధ్వనులు, సన్నాయిలు బాజాభజంత్రీలతో ఉత్సవాలు ప్రారంభం అయినాయి.

ఉదయారంభం ఆనేక దేశాల నుంచి వేలకొలదిప్రజలు గౌతముడు బుద్ధత్వం పొందిన మహాబోధివృక్షమును దర్శించారు.

వివిధ దేశాలనుంచి వచ్చిన యాత్రికులు బసచేసిన మహాబోధి సత్రం నుంచి పెద్దవూరేగింపు ప్రారంభమయింది.

ఎర్రని దుస్తులు ధరించిన టిబెటన్ లామాలు వూరేగింపు ముందు నడిచారు.

వారివెనుక బర్మానుంచి వచ్చిన ఒక వృద్ధ సన్యాసి వెండి పాత్రను ఒకదానిని పట్టుకొని నడిచారు. ఆయనతో బర్మానుంచి వచ్చిన యాత్రికులు నడిచారు.

బర్మావారితర్వాత తూర్పు పాకిస్తాన్‌నుంచి వచ్చిన బౌద్ధులు, వారి వెనుక భారతీయ బౌద్ధులు, వెనుక సింహళీయులు నడిచారు.

ఊరేగింపు చివర తాయిలాండ్, వియత్నాం, కంబోడియా, జపానులనుంచి వచ్చిన 60 మంది భిక్షువులు నడిచారు.

ఈ వూరేగింపు దేవాలయంలో మూడు ప్రదక్షిణలు జరిపి మహాబోధి వృక్షంముందు వెళ్ళికిలబడి ప్రార్థనలు జరిపారు.

బర్మానుంచి వచ్చిన తిలోమ నయయామమైత్రీ సూత్రాన్ని పఠించారు.

తర్వాత చైనా నుంచి వచ్చిన 70 ఏళ్ల భిక్షుని చౌ యాన్ కండ్లు మూసుకొని నిశ్శబ్దంగా ప్రార్థన చేసింది.

తూర్పు పాకిస్తాన్‌నుంచి వచ్చిన బౌద్ధుల ప్రార్థనలయ్యాకతాయిలాండ్ నుంచి వచ్చిన భిక్షువు శీలానందుడు, వియత్నాంనుంచి వచ్చిన రత్నజ్యోతి, కంబోడియానుంచి వచ్చిన గోశాకన్ ప్రార్థనలు జరిపారు.

### దక్షిణ భారతంలో జయంతి ఉత్సవాలు

మద్రాసు, మే 24

గౌతమబుద్ధుని, 2500 పరినిర్వాణ జయంతి ఉత్సవాలను దక్షిణ భారతంలోని వివిధ కేంద్రాల్లో అధికార, అనధికార సంస్థలు ఉత్సాహంగా జరిపారు.

దక్షిణ భారతంలోగల అయిదు రాష్ట్రాల్లోనూ నేడు సెలవుదినంగా ప్రకటించబడింది.

మద్రాసు నగరంలో మహాబోధి సంఘం ఆధ్వర్యాన ఈ ఉత్సవాలు మూడురోజులపాటు జరిగాయి. నేడు జరిగిన ఈ ఉత్సవాల్లో బుద్ధగయను దర్శించి తిరిగి రంగూనుకు వెడుతూ యిక్కడికి వచ్చిన ఆరుగురు బర్మా బౌద్ధ భిక్షువులుకూడా పాల్గొన్నారు.

నేడిక్కడ బుద్ధజయంతి సందర్భంలో జరిగిన బహిరంగ సభకు గవర్నరు శ్రీ ప్రకాశ్ అధ్యక్షత వహించారు.

సింహళానికి చెందిన బౌద్ధమత గురువు వాలదరుమహాతేరా, మద్రాసులోని బర్మా వైస్ కాన్సుల్ శ్రీ యు. థాన్‌మాంగ్‌గాన్లు ప్రసంగించారు.

వెంకటగిరిలో జరిగిన బహిరంగ సభకు మైసూరు ముఖ్యమంత్రి శ్రీ కె. హనుమంతయ్య అధ్యక్షత వహించారు.

త్రివేంద్రం, విజయవాడ, కర్నూల్, కాలికట్, మంగళూరు, మెదురంగాగల పట్టణాలలో ఉత్సవాలు జరిగినట్లు వార్తలు చేరాయి.

## అల్జీరియా సమస్య

### నెహ్రూ పథకంపై ఫ్రెంచి, అమెరికన్ పత్రికల అభిప్రాయాలు

పారిస్, మే 24

అల్జీరియా సమస్య పరిష్కారానికి భారతి ప్రధాని నెహ్రూ సూచించిన పథకంపై ఫ్రెంచి అధికార వర్గాలవారు నేడు కూడా మౌనం వహించారు.

అయితే పత్రేవారం ఫ్రెంచి పార్లమెంటులో అల్జీరియా సమస్యపై చర్చ జరిగినపుడు నెహ్రూ పథకం ప్రస్తావించబడటం తథ్యమని అంతా అనుకుంటున్నారు. మంత్రివర్గంనుంచి మెండేఫ్రాన్స్ రాజీనామాతర్వాత ఫ్రాన్స్ ప్రభుత్వం తన బలాన్ని పరీక్షించుకోటానికి ఈ చర్చను ఏర్పాటు చేసింది.

బహుశా ప్రచారంగల "లీమాండ్" పత్రిక నెహ్రూ పథకంపై వ్యాఖ్యానిస్తూ, ఆయన సూచనలనీ, ఫ్రెంచి ప్రభుత్వఅభిప్రాయాలకీ చాలఅంతరం వుందని, అయినప్పటికీ, అల్జీరియన్ సమస్యకు సంబంధించిన అంతర్జాతీయ వాతావరణాన్ని ఫ్రాన్స్ అర్థం చేసుకోవాలని అన్నది. ఇట్టి పరిష్కారం సమస్యా రాహిత్యానికి విదేశాలనుంచివచ్చిన సూచనలు ప్రభావాన్ని ఆహ్వానించాలన్నది.

"తన సూచన శాంతి సాధనదృష్ట్యా ఉద్దేశింపబడిన స్నేహపూర్వకమైన చర్యఅని నెహ్రూ ఢిల్లీలోని ఫ్రెంచి రాయబారికి తెలిపారు. ఉత్తరాఫ్రికా వ్యవహారాలమంత్రి శ్రీ రాబర్ట్ లాకోస్ట్ ఫ్రాన్స్ తన బలాన్ని పరీక్షించుకోవటానికి ఈ చర్చను ఏర్పాటు చేసింది.

లీమాండీ పత్రిక స్పష్టంచేసింది.

#### అమెరికన్ పత్రిక వ్యాఖ్య

"అల్జీరియాపై నెహ్రూ సలహాను జాతీయవాదులు కాని, ఫ్రెంచి వారు కాని అంగీకరించకపోవచ్చు. కాని ఆయన సలహాను రెండు పక్షాలవారు గౌరవించాలి. ఇరువురూ నెహ్రూ సలహాను అనుభవించాలి. అందుచేత అల్జీరియన్లు ఆయన చెప్పేదేమిటో వినాలి. ఇపుడు ఇండియా అగ్ర రాజ్యం కాబట్టి ఫ్రెంచివారు ఆయన మాటలకి నిలువ ఇవ్వాలి"అని వాషింగ్టన్ "బాల్టిమోర్ సన్" పత్రిక వ్రాసింది.

"నెహ్రూ తీవ్రమైన సూచన లేమీ చేయలేదు. ఫ్రెంచి వారిని నొప్పించకుండ అవలేదు. అల్జీరియాకు స్వతంత్రమూ కావాలనలేదు. మధ్యస్థ ట్యునీషియాలలో కుదిరిన పరిష్కారం లాంటిదే అల్జీరియాకు కూడా సాధ్యమవాలన్నాడు" అని ఈ పత్రిక వ్యాఖ్యానించింది.

### చైనా సందర్శనకు ఈజిప్టు ప్రధాని సమ్మతి

లండన్, మే 24

చైనాను సందర్శించవలసిందన్న ఆహ్వానాన్ని ఈజిప్టు ప్రధాని నాజర్ అంగీకరించినట్లు నవజీవన్ వార్తాసంస్థ నేడు పెకింగ్‌నుంచి ప్రకటించింది.

చైనాకు ప్రధాని ప్రతినిధివర్గాన్ని పంపించవలసిందన్న ఆహ్వానాన్ని కూడా తాము అంగీకరించింది.

### ఖాట్మండులో

ఖాట్మండు, మే 24

నేపాలులోని అతి పురాతన బౌద్ధ పట్టణం పాటన్‌లో తేరంటలు నడగింపంతో నేడు బుద్ధ జయంత్యుత్సవాలు ప్రారంభమయ్యాయి.

నేపాల్ రాజధాని ఖాట్మండులో పిల్లలు, స్త్రీలు, పెద్దలు ధవళవస్త్రాలను ధరించి పవిత్ర స్మృతిచిహ్నాలను భక్తులు దర్శించారు.

కాషాయాంబరాలు ధరించిన బౌద్ధ సన్యాసులు నగరంలో ఎక్కడపడితే అక్కడ కనిపించారు. నేపాలంలోటా ఈనాటి సెలవు దినంగా ప్రకటించారు. జంతువుల వధ నేడు అనేశారు.

### పాతావరణం

ఆంధ్రదేశంలోనికోస్తాప్రాంతంలో కన్న 4గంటలలో స్థానికంగా మంద వర్షపు మబ్బులు కమ్మాయి.

1956 మే 26 శనివారం
దుర్ముఖినామ సంవత్సర
వైశాఖ సంచిక
విదియ రా. 11-54
జ్యేష్ఠ ప. 11-45

విశాలాంధ్ర

శనివారం 26-5-56

## పాకిస్తాన్ రాజకీయాలు

తూర్పు పాకిస్తాన్ ముఖ్యమంత్రి అబు హుసేన్ సర్కార్ అసెంబ్లీలో బడ్జెటును ప్రవేశపెట్టడానికి స్పీకర్ అనుమతి యివ్వలేదు. దానితో తిరిగి రాజ్యాంగ ప్రతిష్టంభన ఏర్పడింది.

పాక్ రాజ్యాంగ సూత్రాల ప్రకారం బడ్జెటును చర్చించడానికి కనీసం 15 రోజులైనా వ్యవధి వుండాలి. మేనెలాఖరుకు చర్చలు సమాప్తంచేసి అసెంబ్లీ ఆమోదం పొందాలి. కాని అసెంబ్లీలో ముఖ్యమంత్రి మే 22 తేదీన బడ్జెటును ప్రవేశపెట్టడానికి అనుమతి అడిగినందున, చర్చించి ఆమోదించడానికి అవసరమైన కనీస వ్యవధి వుండదని ప్రతిపక్ష సభ్యులు అభ్యంతరం లేవదీశారు. దీనిపై బడ్జెటు ప్రవేశపెట్టడానికి అనుమతి నిరాకరించుతూ అసెంబ్లీ స్పీకర్ రూలింగ్ యిచ్చారు.

రెండేళ్ళక్రితంజరిగిన తూర్పు పాకిస్తాన్ ఎన్నికలలో అంతవరదాకా పాక్ రాజకీయాలలో నాయకత్వం వహించుతూ వచ్చిన ముస్లింలీగు తుడిచిపెట్టుకు ఓడిపోయింది. ఐక్యసంఘటన దిగ్విజయం పొందింది. ఐనప్పటికీ ఎన్నికలలో గెలుపొందిన ఐక్యసంఘటన నాయకత్వానికి మంత్రివర్గం నిర్మించే అవకాశమివ్వక, కేంద్రంలో పెత్తనం చలాయించుతున్న ముస్లింలీగు నిరంకుశమైన గవర్నరు పరిపాలన నెలకొల్పింది.

అంతేగాదు. తూర్పు పాకిస్తాన్‌లో జరిగిన పరాజయం లాంటి దానికి అవకాశం లేకుండా, తన అధికారం నిలబెట్టుకోవాలని కేంద్ర ముస్లింలీగ్ నాయకత్వం ప్రయత్నాలు ప్రారంభించింది. అందుకోరకు రాజ్యాంగసభను పిలిచింది. తూర్పుపాకిస్తాన్‌నుంచి ప్రతినిధులను పంపేందుకు ఫజ్లుల్‌హక్ గ్రూపుతో రాజీపడి, ఐక్యసంఘటనలో తగాదాలు పెట్టింది తత్ఫలితంగా అవామీలీగ్ ఫ్రంటునుండి విడిపోయింది. మిగిలిన ఐక్యసంఘటన గ్రూపులు మంత్రివర్గ మేర్పరచడానికి కేంద్రం అంగీకరించింది.

ఇలాంటి లాలూచీ బేరాల ద్వారా లీగ్ నాయకత్వం పశ్చిమ పాకిస్తాన్ అంతటినీ ఒకేరాష్ట్రంగా ఏర్పరచేందుకు, తూర్పు – పశ్చిమ భాగాలకు కేంద్ర పార్లమెంటులో సమానప్రాతినిధ్యం యిచ్చేందుకూ రాజ్యాంగసభ ఆమోదాన్ని పొందింది. కాని సంయుక్త నియోజకవర్గాల ప్రతిపాదనను అంగీకరించనందున కాంగ్రెసు, రిపబ్లికన్ తరగతులకు చెందిన తూర్పు పాకిస్తాన్ ప్రతినిధులు రాజ్యాంగ సభను బహిష్కరించారు.

దీనివల్ల అదివరకే ప్రతిపక్షంగా వుంటున్న అవామీలీగ్‌తో కాంగ్రెసు, రిపబ్లికన్ తరగతుల ప్రతినిధులు చేతులు కలిపారు. తూర్పు పాకిస్తాన్ మంత్రివర్గానికి అసెంబ్లీలో మెజారిటీ లేకుండా పోయింది. ఆ బెదురుతోనే మంత్రివర్గం అసెంబ్లీ బడ్జెటు సమావేశాన్ని మార్చిలో పిలువలేదు. అసెంబ్లీ స్పీకర్‌తో సంప్రదించనైనా లేదు. చివరకు మే 22వ తేదీన పిలచిన సమావేశంలో నామమాత్రపు చర్చలు జరిపి, బడ్జెటును ఆమోదింప జేసుకోవాలని మంత్రివర్గం తాపత్రయపడింది. కాని స్పీకర్ రూలింగ్ యివ్వడంవల్లన అసెంబ్లీ సమావేశం వాయిదా పడింది. గవర్నరు ప్రత్యేకాధికారాలను వినియోగించి బడ్జెటును సర్టిఫై చేయించుకోవాలని మంత్రివర్గం తయారవుతున్నట్టు వార్తలు తెలుపుతున్నాయి.

ఈ విధంగా పాకిస్తాన్‌లో ప్రజాస్వామ్యం నానాటికీ నామరూపాలు లేకుండా అడుగంటుతూంది. లీగ్ నాయకులు, మంత్రులు ప్రజానీకానికి ఏనాడో దూరమయ్యారు ఒక నైపున సామ్రాజ్యవాదులకు వంతపాడుతూ, రెండోనైపున తమలో తాము కీచులాడుతున్నారు.

పశ్చిమ పాకిస్తాన్ ఏకైక రాష్ట్రంగా నిర్మించబడిన తరువాత డాక్టర్ ఖాన్‌సాహెబ్ మంత్రివర్గం ఏర్పడింది. ముస్లిం లీగ్ అసెంబ్లీపార్టీ తమ పక్షం వాడే ముఖ్యమంత్రిగా వుండాలని తీర్మానించింది. ఖాన్ సాహెబ్ లీగ్‌లో చేరడానికి, రాజీనామా యివ్వడానికి కూడ తృణీకరించాడు. రిపబ్లికన్ పార్టీని నిర్మించి, క్రమంగా పశ్చిమ పాకిస్తాన్ అసెంబ్లీలో మెజారిటీ బలాన్ని సంపాదించగలిగాడు.

పాకిస్తాన్ రాజకీయాలలో ఏర్పడిన గందరగోళం, ప్రతిష్టంభన చివరకు ఎలా పరిణమించుతుంది? ప్రజాస్వామ్య శక్తులు చొరవతో ముందుకొచ్చి తమ దేశాన్ని సామ్రాజ్యవాదుల పన్నాగాలనుండి విముక్తి చేయగలరా? దేశంలో ప్రజాపరిపాలన నెలకొల్పగలుగుతారా? అనే విషయాలను ప్రపంచమంతా ఆసక్తితో ఎదురు చూస్తోంది. మన పొరుగుదేశ ప్రజలు తమ స్వాతంత్ర్యాన్ని బలపరచుకొని ప్రజాస్వామ్యపాలనను నెలకొల్పుకోవడంలో జయప్రదమౌతారని ఆశించుదాం.

## అహింసాధర్మమే ఉద్రేకోపశమనానికి ప్రధానమార్గం

పారిస్‌సభలో డాక్టర్ లూథర్ ఈవాన్స్ ఆశాప్రకటన

పారిస్, మే 24

వి. రా. స. విద్య, విజ్ఞాన, సాంస్కృతిక సంస్థ ప్రధాన కార్యాలయంలో నేడు బుద్ధజయంత్యుత్సవాలు జరపబడ్డాయి.

సంస్థ డైరెక్టరు డాక్టర్ లూథర్ ఈవాన్స్ సభలో ప్రసంగిస్తూ బుద్ధుడు బోధించిన అహింసా ధర్మాచరణమే నేటి ప్రపంచ ఉద్రిక్తతలనూ, వ్యక్తుల విద్వేషాలనూకూడ తగ్గించగలదన్నారు.

"నేడు మానవజాతిని ఆందోళన పరుస్తున్న ఒత్తిడులను తగ్గించడానికి ఈ సిద్ధాంతాన్ని అంగీకరించడమే కర్తవ్యం. ప్రపంచంలోని సంస్కృతుల బహుముఖ మూల సూత్రాల్ని అర్థంచేసుకొని వానిని సన్నిహితం చేయడానికి అవకాశం యివ్వాలి.

భవిష్యత్తులో పెద్దఎత్తున పరిశ్రమలను ప్రభుత్వ యాజమాన్యన నిర్వహించాలని మనం అనుకొంటున్నపుడు మికోయన్ చెప్పిన సత్యాన్ని మనం గుర్తుపెట్టుకోవాలి. ప్రభుత్వ అధీనంలో గల పరిశ్రమలుగదా అని ప్రతిరోజూ వాటిమీద పార్లమెంటు కంట్రోలు చేయడానికి పూనుకుంటే పని కుంటుపడే ప్రమాదం వుంది.

## అయిదు ప్రణాళికలతో సోషలిస్టు సమాజం

### ఏర్పడగలదని శ్రీ నెహ్రూ ఆశాభావం

న్యూఢిల్లీ, మే 23

అయిదు పంచవర్ష ప్రణాళికలను పూర్తి చేసేటప్పటికి సోషలిస్టు సమాజాన్ని నిర్మించాలన్న మన ఆశయం తూచా పుగా నేరవేరవచ్చునని తాను ఆశిస్తున్నట్లు నేడు ప్రధాని నెహ్రూ ద్వితీయపంచవర్ష ప్రణాళికను బట్టుకు ప్రవేశపెడుతూ నేడు లోక్ సభలో అన్నారు.

ప్రణాళికపై లోక్ సభలో మూడు రోజులపాటు సాధారణ చర్చ జరుగుతుంది.

ద్వితీయ ప్రణాళికా కాలంలో ఆహారోత్పత్తి నూటికి 25 నుండి 40 వరకూ హెచ్చుతలదనే ఆశాభావాన్ని కూడా శ్రీ నెహ్రూ తన ప్రసంగంలో వెలిబుచ్చారు. విదేశ మారకాన్ని తగినంతగా సంపాదించుకోగలమనే నమ్మకం రోజురోజుకు ఎక్కువగా వుందని ఆయన అన్నారు. అలాగే ప్రభుత్వవ్యాపారం హెచ్చించడం ద్వారా మార్కెట్లను నిర్మించుకోవాలని కోరారు.

నవభారత నిర్మాణంలో ప్రయివేటు పెట్టుబడిదారులు నిర్వహించవలసిన పాత్ర తగినంతగా గలదనీ, అందువలన ప్రయివేటు రంగాన్ని తేలిక పరచడం తగదన్నారు. ప్రయివేటు పెట్టుబడిదారులను అదుపులో పెట్ట గలిగినశక్తి ప్రభుత్వానికి గలదని సభవారికి ఆయన హామీ యిచ్చారు.

పరిశ్రమలను జాతీయం చేసి నిర్వహించాలనడంలో ప్రభుత్వం పిడివాదం అనుసరించదని శ్రీ నెహ్రూ అన్నారు ప్రభుత్వ ఆస్తులలో వుండే పరిశ్రమల నిర్వహణపై పార్లమెంటు అజమాయిషీ హెచ్చుగా వుండాలన్న వాదనను గురించి శ్రీ నెహ్రూ ప్రస్తావించి ఆయా పరిశ్రమలను నిర్వహించే వారికి ఎక్కువ స్వతంత్రం యివ్వడం అవసరమని అన్నారు.

"భారతదేశ ప్రయోజనాలదృష్ట్యా నే ఆసియాలోని మన యిరుగు పొరుగు దేశాలు అభివృద్ధి చెందడం అవసరం. కాని దురదృష్టవశాత్తూ భారతదేశం ఈ విషయంలో ఏమంత పెద్దగా వాటికి సహాయపడే స్థితిలో లేదు. తాను చేయగలిగిన స్వల్ప సహాయమేమో చేసింది."

ఆదాయాలకు పరిమితి పెట్టాలనే వాదనను గురించి శ్రీ నెహ్రూ ప్రస్తావించి యిలా అన్నారు:

"ప్రస్తుతం సమాజంలోవున్న అసమానతలను సాధ్యమైనంతవరకూ తగ్గించాలనే ఆశయంతో ప్రతి ఒక్కరూ ఈ వాదనను సహజంగా బలపరుస్తారు. కాని అభివృద్ధి చెందుతున్న సమాజంయొక్క ప్రధానమైన బాధ్యత హెచ్చుసంపదను ఉత్పత్తి చేయడమేనని గుర్తుంచుకోవాలి. ఉత్పత్తి హెచ్చనిదే పంచేందుకు ఏమీ ఉండదు."

## నిర్వాహకులకు పూర్తి బాధ్యత

నెహ్రూకు మికోయాన్ సలహా

న్యూఢిల్లీ, మే 24

"మీ కార్యనిర్వాహకులకు పూర్తి బాధ్యతే యివ్వని పక్షంలో పనిబరగడం అవశ్యమవుతుంది. తత్ఫలితంగా మీరు నష్టపడిపోతారు. చాలా అనుభవంపొందిన తరువాత రష్యాలో మేము మన కార్య నిర్వాహకులను మనం విశ్వసించి వారు ముందుకు సాగిపోయేందుకు అవకాశం యివ్వాలనే నిర్ణయానికి వచ్చాం." ఈ విషయం సోవియట్ ఉప ప్రధాని మికోయన్ తనతో చెప్పినట్లు ప్రధాని నెహ్రూ నేడు లోక్‌సభలో తెలిపారు.

ఇక్కడ పత్రికా విలేఖరుల గోష్ఠిలో సిరోకే మాట్లాడుతూ, ఆయుధాల సరఫరా, నిరాయుధీకరణ గురించి తమ ప్రభుత్వ విధానాన్ని వివరించారు.

నిరుడు ఈజిప్టుతో ఆయుధాల ఒప్పందం చేసుకున్నట్లు సిరియాతో కూడా చేసుకుంటారా అని ప్రశ్నించగా, "పరస్పర ఆర్థిక సంబంధాల అభివృద్ధిపై సిరియాతో సంప్రతింపులు జరుపుతున్నాము. సైనిక సరుకులలో కూడా సిరియారు ఆసక్తి వుంది" అని జవాబు చెప్పారు.

అయితే ప్రపంచమందంతటా శాంతిని పటిష్టంచేయడమే జెక్ ప్రభుత్వ విధానమని, దురాక్రమణ కార్యాలకుగాని, యుద్ధం రెచ్చగొట్టే చర్యలకు గాని తమదేశం ఆయుధాలు సరఫరా చేయదని అన్నారు.

సోవియట్ ననుసరించి మీరుకూడా సైన్యాలను తగ్గించుకుంటారా అని అడ్డగా, అది సాధ్యంకాదని, జెక్ సైన్యాలు శాంతి కాలంలో వుండవలసిన వాటికంటెతక్కువగానే వున్నవని అన్నారు. ఐతే అగ్రరాజ్యాలు నిరాయుధీకరణ గురించి ఒప్పందానికివచ్చే పక్షంలో, జెకోస్లొవేకియా కూడా తమ సైన్యాలను తగ్గించుకుంటుందన్నారు.

ఉత్పత్తిని గురించి మాట్లాడుతూ, మనిషికి సగటు విద్యుచ్ఛక్తి ఉత్పత్తిలో జెకోస్లొవేకియా ఫ్రాన్సును మించిపోయింది. అయితే బ్రిటన్, పశ్చిమజర్మనీ, అమెరికాలను ఇంకా మించలేదు. 1960 నాటికి ప్రస్తుతం బ్రిటన్, పశ్చిమజర్మనీల ఉత్పత్తిస్థాయిని జెకోస్లొవేకియా మించిపోతుంది. అయితే ఆదేశాలలో ఉత్పత్తిపెరగదని కాదు."

## "దురాక్రమణ కార్యాలకు ఆయుధాలుఇవ్వబోము"

### జెకొస్లావేకియా ప్రధాని ప్రకటన

ప్రాగ్, మే 24

ప్రపంచ మంతటా శాంతిని రక్షించడమే జెకొస్లావేకియా విధానం. దురాక్రమణ కార్యాలకు జెకొస్లావేకియా ఎన్నడూ ఆయుధాలను సరఫరా చేయదు అని జెక్ ప్రధాని విలియం సిరోకే నేడిక్కడ ప్రకటించారు.

ఇది సాధ్యమేనని చెప్పవచ్చు.

"అమెరికాలో మరింత ఉన్నతమైన ఉత్పత్తి ప్రమాణాలు వున్నవిషయం మాకు తెలుసు. సగటుఉత్పత్తిలో అమెరికాను కూడా మించిపోవాలని మాఅభిమతం. మా అనుభవాన్నిబట్టి

## మెండే ఫ్రాన్స్ రాజీనామా

### అల్జీరియా సమస్యపై మంత్రివర్గంలో భేదాభిప్రాయం

పారిస్, మే 23

అల్జీరియా సమస్యపై ఫ్రెంచి ప్రభుత్వ విధానంలో భేదించినందున, ప్రస్తుతం మంత్రిగానున్న మెండే ఫ్రాన్స్ తన పదవికి రాజీనామా ఇవ్వడానికి సంకల్పించారు.

అల్జీరియాలో ఫ్రెంచి ప్రభుత్వం సైనిక బలగాలపై ఎక్కువగా కేంద్రీకరిస్తున్నదని, అలాకాకుండా ఆర్థిక, రాజకీయ సంస్కరణలను ప్రవేశపెట్టి అరబ్ ప్రజల అభిమానాన్ని చూరగొనాలని ఆయన వాదిస్తున్నారు. ఆయన ఈక్రింది చర్యలకు సూచించారు:

1. రాజకీయ ఖైదీలను విడుదల చేయాలి.
2. జాతీయ పత్రికల ప్రచురణకు అనుమతివ్వాలి.
3. రాజకీయ సంస్కరణలను వ్యతిరేకించే ఫ్రెంచిఅధికారులను అల్జీరియా నుండి వెనక్కి పిలిపించాలి.
4. ప్రస్తుతం వున్న మున్సిపల్ అధికారులను రద్దుచేయాలి.
5. పెద్ద ఎస్టేట్లను స్వాధీన పర్చుకోవాలి.

## తూర్పు పాకిస్తాన్‌కి సోవియట్ ఆహారం

కరాచీ, మే 24

తూర్పుపాకిస్తాన్‌లో పంచడానికై సోవియట్ ప్రభుత్వం 20 వేల టన్నుల బియ్యాన్ని, 20 వేల టన్నుల గోధుమను పంపడానికి సంసిద్ధతను వెలిబుచ్చగా, పాక్ ప్రభుత్వం అంగీకరించింది.

సోవియట్ పంపే ఆహార ధాన్యాల రవాణా ఏర్పాట్లను గూర్చి ఇపుడు చర్చలు సాగుతున్నాయి.

## జీవిత భీమా జాతీయంచేసే బిల్లు

### లోక్‌సభలో ఆమోదం

న్యూఢిల్లీ, మే 23

భారత దేశంలో జీవిత భీమావ్యాపారాన్ని జాతీయంచేసి, ఒక కార్పొరేషన్‌ను నెలకొల్పడం ద్వారా ఆ వ్యాపారాన్ని కొనసాగించాలన్న ప్రభుత్వ బిల్లు నేడు హర్షధ్వనాల మధ్య లోక్‌సభ నేడు ఆమోదించింది.

ఇక ఈ బిల్లు రాజ్యసభ ఆమోదానికి ప్రవేశపెట్టబడుతుంది.

యజమానులకు చెల్లించబడిన నష్టపరిహారం సుమారు 550 లక్షలు వుండగలదని శ్రీ దేశముఖ్ తన అందనా తెలియజేశారు

## చౌ ఎన్ లైకి ఈజిప్టు ఆహ్వానం

కైరో, మే 23

ఈజిప్టు సందర్శించదలచినందుగా చైనా ప్రధాని చౌ ఎన్ లైని, ఈజిప్టు ప్రధాని నాజర్ త్వరలో ఆహ్వానిస్తారని నాజర్ సన్నిహిత వర్గాలవారు నేడు తెలియజేశారు.

ఈజిప్టు మత వ్యవహారాలమంత్రి షేక్ అహ్మద్ హస్సన్ వాషింగ్టన్ త్వరలో పెకింగ్ వెళ్ళి, కర్నల్ నాజర్‌నుంచి వ్యక్తిగతమైన లేఖను చౌ – ఎన్ – లైకి అందజేస్తారని తెలుస్తోంది.

## తూర్పు పాకిస్తాన్‌లో రాష్ట్రాలలో ఆయుర్వేద పరిశోధనా కేంద్రాలు

### స్థాపనవ్యయాన్ని భరించడానికి కేంద్ర ప్రభుత్వ అంగీకారం

మద్రాసు, మే 23

రాష్ట్రాలలో ఆయుర్వేద పరిశోధన సంస్థలకయ్యే ఖర్చునంతా భరిస్తామని కేంద్ర ప్రభుత్వం అంగీకరించినట్లు తిరువేంద్రం ఆయుర్వేద కళాశాల ప్రిన్సిపాల్ డాక్టరు ఆచంట లక్ష్మీపతిగారు నేడిక్కడ వెల్లడించారు.

ఢిల్లీలో ప్రణాళికసంఘం ఆరోగ్య కార్య క్రమాలపై జరిపిన చర్చలకు హాజరై శ్రీ లక్ష్మీపతిగారు నేడిచ్చటికి వచ్చారు. ఈ చర్చలకు హాజరైన ప్రణాళిక సంఘ ఉపాధ్యక్షుడు శ్రీ వి. టి. కృష్ణమాచారిగారూ, దేశంలో అయిదారు ఆయుర్వేద పరిశోధన కేంద్రాలు స్థాపించడానికి, రాష్ట్రస్థాయిలో పెద్ద ఆయుర్వేద కళాశాలలు స్థాపించడానికి ఆసక్తి చూపారని శ్రీ లక్ష్మీపతిగారు తెలిపారు. ఇంకా ఇలా అన్నారు.

"ఆయుర్వేద కళాశాలల స్థాపనకయ్యే ఖర్చులో నూటికి 75 వంతులు భరించడానికి 25 వంతులు అప్పుగా యివ్వడానికి, పరిశోధన సంస్థలకయ్యే ఖర్చునంతా భరించడానికి అంగీకరించింది. రాష్ట్రాలలో స్థాపించిన పరిశోధన సంస్థలలో ఒక్కొక్కటి మంచానికి రెండు వేల చొప్పున యివ్వడానికి అంగీకరించింది.

తిరుగుచ్చి ప్రభుత్వం ఆదర్శ ఆయుర్వేద పరిశోధన కేంద్రాన్ని స్థాపించడానికిగాను 57 లక్షలు మంజూరు చేసింది. ఇందులో పోస్టు గ్రాడ్యుయేట్ తరగతులు కూడా నడుపబడతాయి".

## మాజీ సైనికుల సహాయనిధి

### విద్యాసౌకర్యాల తగ్గింపు

కర్నూలు, మే 24

సైనికులపై, మాజీసైనికులపై ఆధారపడివుండే వారికి విద్యాసౌకర్యాల నిమిత్తం సంవత్సరానికి యిచ్చే 4లక్షల బదులు 60 వేల రూపాయలకు ఈ సంవత్సరంనుండి తగ్గించాలని మాజీ సైనిక పునర్నిర్మాణనిధి సంఘం నిర్ణయించింది.

సైనికుల సంతానానికి తప్పితే తమ్ముడు, చెల్లెలు మొదలైనవారికి సహాయం యివ్వనవసరం లేదనికూడా నిర్ణయించారు.

పోస్టు గ్రాడ్యుయేట్ తరగతులు చదివే వారికిచ్చిన సౌకర్యాలను 1956-57 విద్యా సంవత్సరంనుండి తీసివేస్తారు. పుస్తకాల నిమిత్తం ఇచ్చే గ్రాంటులను 1957 – 58 నుండి నిలిపివేస్తారు.

సహకార పద్ధతిని రకరకాల సంస్థలు భూమి సాగు సంస్థలు మొదలైన సందర్భాలలో యిచ్చే సహాయాన్ని యథాతథంగానే యిస్తారు. క్షయరోగులకుకూడా సహాయం చేస్తారు.

మాజీ సైనికుల సహాయార్థం ఇప్పుడు ఉన్న 15 లక్షల నిధి ఇంకా 15 సంవత్సరాలపాటు రావలసివుంది గనుక ఈ విధంగా తగ్గించివేశారు. అయితే వైద్యసౌకర్యాలుమాత్రం తగ్గించు.

ఆంధ్రదేశంలో 75,324 మంది మాజీసైనికు లున్నారు.

## యుగోస్లావియాలో అణుకర్మాగారం

### సోవియట్ సహాయంతో నిర్మాణం

బెల్‌గ్రేడ్, మే 24

యుగోస్లావియాలో సోవియట్ సహాయంతో నిర్మించే ప్రప్రథమ అణుశక్తి ఉత్పాదక యంత్రం గురించి ఉభయదేశాలు నేడు సాంకేతిక ఒప్పందం కుదుర్చుకున్నాయి.

యుగోస్లావ్, సోవియట్ శాస్త్రజ్ఞులు మూడు వారాలపాటు నిర్వహించిన చర్చలు జరిపినపిమ్మట ఈ ఒప్పందం కుదిరింది. 1958 ప్రారంభానికి ఈ కర్మాగార నిర్మాణం పూర్తి అవుతుందని ప్రకటించబడింది.

పశ్చిమ పాకిస్తాన్ మంత్రివర్గ సభ్యుడుగా మీర్‌గులాంకాదిర్ ప్రమాణ స్వీకారం చేశారు.

## "కర్ణాటక" రాష్ట్రం

### కన్నడరాష్ట్ర నామకరణపై ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షుని ప్రకటన

బెంగుళూరు, మే 24

కన్నడ భాషా ప్రాంతాలతో ఏర్పడబోతున్న కొత్త రాష్ట్రానికి "కర్ణాటక రాష్ట్ర" మనే పేరు వుండాలనేది మైసూరులోనూ, తదితర కర్ణాటక ప్రాంతాల్లోనీ మెజారిటీప్రజల అభిప్రాయమని కర్ణాటక ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ సి. కె అంబీ నేడు పత్రికలవారితో మాట్లాడుతూ అన్నారు.

"కర్ణాటక" అనే నామకరణం శతాబ్దాలుగా వున్నదని, మైసూరు రాజు ఈనాటికి కూడా "అఖండ కర్ణాటక రత్నసింహాసనాధీశా" అని పలుకబడుతున్నాడనిఆయనచెప్పారు.

ఒకవేళ కొత్తరాష్ట్రం "మైసూరు" అనేపేరుతో ప్రారంభించబడినా అది "కర్ణాటక"గా మారితీరుతుందనిఆయన ఉద్ఘాటించారు.

దక్షిణ ప్రదేశ్‌పై మీ అభిప్రాయమేమిటని ప్రశ్నించగా తాను దక్షిణ ప్రదేశ్ నిర్మాణానికేగాక ద్విభాషా రాష్ట్ర నిర్మాణానికే ప్రతికూలమని చెప్పారు.

## ఆంధ్రలో ఉచిత మాధ్యమిక విద్య

### ప్రవేశపెట్టగలమని శ్రీ గోపాలరెడ్డి ఆశాభావం

మద్రాసు, మే 24

మద్రాసువలెనే ఆంధ్రలోకూడా ఉచిత మాధ్యమిక విద్యను ఏర్పాటు చేయగలమని ఆంధ్ర ముఖ్యమంత్రి శ్రీ గోపాలరెడ్డిగారు నేడిక్కడ అన్నారు. ఇందుకు కావలసినధనాన్ని సంపాదించగలమని ఆశాభావం వెల్లడించారు.

## ఆల్జీరియన్ విప్లవకారుల వేట

### 24 గంటలలో వందమంది బలి

ఆల్జీర్స్, మే 24

ఆల్జీరియాలో గత 24 గంటలలో ఫ్రెంచి సైనికులు కనీసం వందమంది జాతీయవాదులను చంపినట్లు అనధికార అంచనాలు తెలియజేస్తున్నవి.

ఆల్జీర్స్‌లో పోలీసులు ప్రతివారిని సోదాచేసి, "అనుమానాస్పదంగా" వున్నవారిని 48 మందిని అరెస్టుచేశారు.

ఆల్జీర్స్‌కు ఆగ్నేయంగా 25 మైళ్ల దూరంలో మూడు వేలమంది ఫ్రెంచి సైనికులు టాంకులతోసహా అడవులను గాలిస్తున్నారు. విమానాలు కూడా వీరికి తోడ్పడుతున్నాయి.

## తూర్పు గోదావరిజిల్లా కమ్యూనిస్టు కమిటీ ప్లీనం సమావేశం

### జూన్ 3, 4 తేదీలకు వాయిదా

రాజమండ్రి, మే 24

తూర్పు గోదావరిజిల్లా కమ్యూనిస్టు కమిటీ ప్లీనం సమావేశం యిదివరకు తెలియజేసినట్లు మే నెల 27, 28 తేదీలలో జరుగదు. జూన్ నెల 3, 4 తేదీలలో రామచంద్రపురం తాలూకా పందలపాకలలో జరుగుతుంది.

జిల్లాకమిటీ సమావేశం యిదివరలో తెలియజేసినట్లు మే 26వ తేదీన జరుగదు. జూన్ 2వ తేదీన పందలపాకలో జరుగుతుంది.

అంతర్జాతీయ సమస్యలపై అమెరికన్లు వైఖరి కొద్ది సంవత్సరాల పూర్వం కన్నా సరళంగా వుందని బ్రిటిష్ లేబర్‌పార్టీ వాయకుడు గెయిట్‌స్కెల్ అన్నారు.

## బుద్ధజయంతి ఉత్సవాలు సారనాథ్‌లో

సారనాథ్, మే 24

బుద్ధునికి జ్ఞానోదయమైన సారనాథ్‌లో ఆయన మహా పరినిర్వాణ జయంత్యుత్సవాలకు 10 వేలమంది వచ్చారు. యు. పి. ముఖ్యమంత్రి డాక్టర్ సంపూర్ణానంద్ ఈ ఉత్సవాలను ప్రారంభించారు.

ఇదే సందర్భంలో డాక్టర్ సంపూర్ణానంద, సారనాథ్ రైల్వే స్టేషన్‌కు ప్రారంభోత్సవం జరిపారు. 8 లక్షల వ్యయంతో నిర్మించిన ఈ స్టేషన్ స్తూపాకారంలో ఉంది. ఆశోక స్థంభంవలె ఉండే శిల్ప విధానంలో సింహద్వారం నిర్మించారు. మొట్టమొదటి రైలు నేడు సారనాథ్‌నుండి కాశీ బయలుదేరింది.

ఉత్సవాలసందర్భంలో సింహళం, బర్మా, తాయిలాండులనుండి బౌద్ధ భిక్షువులు వచ్చారు. మూలగంధి కుటి విహారంలో బంగారు పూతలో ఉన్న బుద్ధవిగ్రహానికిపూజలుచేశారు. మహాబోధిసంఘ కార్యదర్శి శ్రీసంఘరత్న బుద్ధుని ధర్మసూత్రాలను వివరించారు.

## సాంచిలో

సాంచి, (భోపాల్) మే 24

బుద్ధుని ప్రధాన అనుయాయులైన సారిపుత్త, మహామ్మొగ్గలాన ధాతువుల పూజతో నేడిక్కడ బుద్ధజయంత్యుత్సవాలు ప్రారంభమయ్యాయి.

కొండమీదగల విహారాన్ని అలంకరించారు. సారిపుత్త, మొగ్గలాన ధాతువులను విహారంలోని భూగృహం నుండి ప్రజలందరు చూడటానికి వీలుగా బైటకి తెచ్చారు.

## వైశాలిలో

వైశాలి, మే 24

ఎంతో కాలం బుద్ధుడు నివసించిన, ధర్మప్రబోధంచేసిన వైశాలిలో బౌద్ధ శిథిలాలను చూడడానికి వేలాదిప్రజలు వచ్చారు. మహావీరుడు యిక్కడే జన్మించాడు. వైశాలి ప్రాంతమంతా విద్యుద్దీపాలతో అలంకరించారు. మహాపరినిర్వాణ ఉత్సవాల సందర్భంలో జానపదనృత్యాలు, సాంస్కృతిక ప్రదర్శనాలు జరిగాయి.

## సిద్ధార్థుని జన్మస్థలంలో

సిద్ధార్థ గౌతముడు జన్మించిన లుంబినీవనంలోని స్తూపంవద్ద నేపాల్ రాజోద్యోగులు వుత్సవాలు జరిపారు.

## కలకత్తాలో

బుద్ధజయంతి ఉత్సవాల సందర్భంలో నేడు కలకత్తాలోని ఆసుపత్రులలో రోగులకు పండ్లు, పూలూ పంచిపెట్టారు. అనాథ శరణాలయ పెక్కింటికి శంకుస్థాపనలు చేశారు.

నగరంలోని అశోకచక్ర జయంతి ఉత్సవాలు జరిగాయి.

సాయంత్రం దక్షిణ కలకత్తాలోని దేశప్రియ పార్కులో పశ్చిమ బెంగాల్ బుద్ధ జయంతి ఉత్సవాల కమిటీ ఆధ్వర్యాన బహిరంగ సభ జరిగింది.

ప్రఖ్యాత చరిత్రకారుడు శ్రీ జదునాథ్ సర్కార్ సభకు అధ్యక్షత వహించుతూ బుద్ధుని సందేశ ప్రాధాన్యతను వివరించారు.

సంస్కృతి ప్రదర్శనాలు కూడా జరిగాయి.

జయంతి ఉత్సవాల సందర్భంలో కలకత్తాలోని ఆలిండియా రేడియో కేంద్రంవారు ప్రత్యేక కార్యక్రమాలను ఏర్పాటు చేశారు

గౌహతి, గ్వాలియర్, అల్లాహాబాద్ బొంబాయి, కటక్, తదితర పట్టణాల్లో కూడ జయంతిఉత్సవాలు జరిగాయి.

## బీహార్‌లో

పాట్నా, మే 24

బౌద్ధ విహారాలు హెచ్చుగావున్న బీహార్ రాష్ట్రంలో నేడు బుద్ధ జయంతి ఉత్సవాలు అత్యంత వైభవంగా జరిగాయి.

రాష్ట్రమంతటా విహారాలు వుండటం మూలంగానే ఈ రాష్ట్రానికి బీహార్ అని పేరు వచ్చింది.

రాష్ట్రంలోని ముఖ్యమైన ప్రాంతాల్లో ఉదయమే ప్రభాత్ భేరీలు జరిగాయి. సాయంత్రం ఊరేగింపులూ, సభలూ జరిగాయి. ముఖ్యంగా బుద్ధగయ, నలందా, వైశాలీలలో చెప్పుకోదగ్గ అలంకరణకూడ జరిగింది.

బుద్ధగయలో జరిగిన ఈబహిరంగ సభకు పదివేలకుపైగా హాజరయారు.

# కందుకూరి వీరేశలింగం వర్ధంతి: మే 27వ తేదీన జరపాలని మహిళాసంఘం విజ్ఞప్తి

విజయవాడ, మే 22

కృష్ణాజిల్లా మహిళాసంఘం కార్యదర్శి శ్రీమతి బాలి రాజ్యేశ్వరమ్మగారు ఇలా వ్రాస్తున్నారు

యువకులారా, స్త్రీ జనోద్ధారకులు అయిన శ్రీ కందుకూరి వీరేశలింగం పంతులుగారి వర్ధంతి ఈ నెల 27 వ తేదీన వాడవాడలా జరపవలసి వున్నది. పంతులుగారు 19.9 మే 27 న పరలోకగతులయినారు.

యావత్కీవితం బాల్య వివాహాది సాంఘిక దురన్యాయాలకు వ్యతిరేకంగా శ్రీ వీరేశలింగంగారు అహర్నిశలూ పోరాటం జరిపారు. ఆయన వితంతు వివాహాలను ప్రోత్సహించి, స్త్రీ విద్య కోసం అహర్నిశలూ కృషి చేశారు.

వీరేశలింగంగారి కాలంలో మన దేశం అస్వతంత్రంగా వుండేది. నేడో మనది స్వతంత్ర దేశం. కాని నేటికీ కట్నాలు ఇవ్వడం లేకుండా పెండ్లిండ్లు జరుగుతున్నాయి. వివాహాన్ని నిర్లక్ష్యం చేయడంలో అస్థి విషయాలు ప్రధానపాత్ర వహిస్తున్నాయి. ఆడపిల్లలపాలిట వరకట్నాల సమస్య బాధాకరంగా తయారయింది. బాల్యవివాహాలుకూడ తలెత్తుతున్నాయి. మూఢనమ్మకాలు పెచ్చు పెరుగుతున్నాయి. కుల, మత ప్రభావం సంఘంమీద బలంగానే ఉంది.

ఈ పరిస్థితులలో వీరేశలింగంగారిని సంస్మరించి ఆయన మానవ జాతికే సాంఘిక దురన్యాయాలకు, మూఢ నమ్మకాలకు, వరకట్నాలకు వ్యతిరేకంగాను, బాల్యవివాహాలను అరికట్టేందుకూ కృషి చెయ్యాలి.

ప్రథమ పర్యాయంగా స్త్రీకి సమాన గౌరవ ప్రతిపత్తినిస్తూ పురుషునితో బాటు వారసులుగా రాజ్యసభలో గుర్తించినప్పటికీ లోక్‌సభలో మాత్రంలేకపోవడం ఈ హక్కును పరిమితం చేశారు. స్త్రీ జాతికి జరిగిన ఈ అన్యాయాన్ని తొలగించాలి.

వరకట్నాల నిషేధంబిల్లు ఆంధ్ర శాసనసభలో ప్రవేశపెట్టారున్నారు. ఈ బిల్లు సత్వరం చట్టమొచ్చేటట్లు చేసుకోవలసిన బాధ్యతమహిళలకుంది మీద ఉంది.

## బజారుధరలు

విజయవాడ, మే 25

(మధ్యాహ్నం గం. 1 వరకు)

### బంగారం ధరలు

| | | |
|---|---|---|
| తులానికి పాత | 101 | 0 0 |
| కొత్త | 100 | 8 0 |
| కడియం(ఎడ్వర్డు) | 68 0 0 | (జార్జి)67/ |
| వెండి 100 తులములకు | 175 | 0 0 |
| 1 తులము | 1 | 18 0 |

### ధాన్యం ధరలు

| | | |
|---|---|---|
| 24 పౌండు | 24 | 8 0 |
| వంకసన్నాలు | 22 | 8 0 |
| 12 పౌండు | 21 | 12 0 |
| అక్కుళ్ళు | 21 | 12 0 |
| కనుము | 21 | 8 0 |
| కొణామణి | 21 | 8 0 |

### బియ్యం ధరలు

| | | |
|---|---|---|
| 24 పౌండు | 56 | 8 0 |
| వంకసన్నాలు | 53 | 0 0 |
| 12 పౌండు | 50 | 0 0 |
| అక్కుళ్ళు | 50 | 0 0 |
| కనుము | 49 | 8 0 |
| కొణామణి | 49 | 8 0 |

### అపరాల ధరలు

| | | |
|---|---|---|
| మినుములు 240 పౌ. | 56 | 8 0 |
| కందులు | 86 | 0 0 |
| పల్లపెసలు(మూగాడి) | 41 | 0 0 |
| పచ్చపెసలు 290 పౌ. | 40 | 0 0 |
| పచ్చపెసలు(పెట్టిది) | 40 | 0 0 |
| పెసరలు (తేలవారి) | 86 | 0 0 |
| పెసరలు (పంజాబు) | 83 | 0 0 |
| ధనియాలు 90 పౌనులు | 31 | 8 0 |
| ఉలవలు | 32 | 0 0 |
| ఆముదాలు | 40 | 0 0 |
| సంచార (ఉయ్యూరు) | 91 | 6 0 |
| చెట్లం మణుగు | 3 8 0 | 4 10 0 |
| మిర్చి ,, | 17/- | 27 0 0 |
| నీరుల్లి ,, | | 1 10 0 |
| వెల్లుల్లి ,, | | 7 12 0 |
| చింతపండు(మణుగు) | 4-0-0 | 7 0 0 |
| నువ్వుల నూనె (మణుగు) | | 22 0 0 |
| కొబ్బరినూనె డబ్బా | | 25 8 0 |
| తేయాకునగప్పు 177 పౌ. | 58/- | 60 8 0 |
| ,, నూనె మణుగు | | 16 13 0 |
| ,, కేక్ 160 పౌ. | | 15 4 0 |
| ,, పుడ్డింపిండి 160 పౌ. | | 17 4 0 |
| కొబ్బరికాయలు 1000 | | 132 0 0 |
| పసుపు పుట్టి | | 160 0 0 |
| పంచదార 100 | | 98 0 0 |
| ఫార్వర్డ్ | | 93 8 0 |

## శ్రీ అవసరాల సన్మానసభ

విజయనగరం, మే 18

నేటి ఉదయం విజయనగరం మిన్నర్వా హోటలులో కవకుడూ, విమర్శకుడూ, పరిశోధకుడూ, నాటక రచయితా అయిన శ్రీ అవసరాల సూర్యారావుకు సన్మానసభ జరిగింది. సన్మాన సభకు డాక్టర్ బి. వి. సంజీవరావుగారధ్యక్షత వహించారు. సభకు పలువురు పురప్రముఖులు, పండితులు విచ్చేశారు. శ్రీ చల్లపల్లి బ్రహ్మాజీరావుగారు సదస్యులకు ఆహ్వానం చెప్పారు.

అధ్యక్షులు శ్రీ సంజీవరావుగారు విజయనగరం కళాశాల ఆంధ్ర భాషాచార్యులు శ్రీ కోణంకి అప్పలస్వామిగారు సుప్రసిద్ధ పండితులు, సంస్కృత కళాశాల మాజీ ప్రిన్సిపాల్ శ్రీ మత్తిగుళ్ళ వరదాచార్యులు ఎం. ఏ., ఎల్. టి. గారు పురపాలకోన్నత పాఠశాల ఆంధ్ర పండితులు విద్వాన్ శ్రీ కుమరాడ సత్యనారాయణగారు అవసరాల రచనా ప్రాశస్త్యమును గురించి ప్రసంగించారు.

అనంతరం సన్మానసంఘం తరఫున కథకుడు శ్రీ నిష్టల వెంకటరమణమూర్తి సన్మానపత్రాన్ని సమర్పించారు. సన్మానపత్రాన్ని ఆంధ్రా ఆర్ట్సు ఎకాడమీ ప్రిన్సిపాల్ శ్రీ అంట్యాకుల వైదేహరాజాగారు ముచ్చటగా తయారుచేశారు. వారి శిష్యులు, సుప్రసిద్ధ చిత్రకారులు శ్రీ కేతిరెడ్డి భాస్కరరావుగారు రచించిన వర్ణచిత్రం "సుషుప్తి"ని శ్రీ అవసరాలకు బహూకరించారు. సన్మాన సంఘం వారు శ్రీ అవసరాలకు ఖడ్గరత్నాలవ, మూడువందల రూపాయలు సమర్పించి సత్కరించారు.

తరువాత జరిగిన సన్మానానికి శ్రీ అవసరాల సూర్యారావుగారు కృతజ్ఞత తెలిపారు.

సభానంతరం శ్రీ అవసరాలచే రచింపబడిన "పంజరం" అను నాటకాన్ని శ్రీ నటరాజ కళాసమితి, శ్రీకాకుళం వారు చక్కగా ప్రదర్శించారు.

## విశాలాంధ్ర ప్రభుత్వానికి అనువైన భవనాలు లేవనటం సరికాదు

### హైద్రాబాదు ఉపమంత్రి స్పష్టీకరణ

పెదపాలెం, మే 18

విశాలాంధ్ర ప్రభుత్వానికి హైద్రాబాదునగరంలో చాలినన్ని భవనాలు లేవని చీఫ్ సెక్రటరీ చేసిన ప్రకటన వాస్తవానికి దూరంగా ఉందని హైద్రాబాదు ఉపమంత్రి శ్రీ ఎం. ఎస్. రాజలింగంగారు ఆంధ్రదేశ గ్రంథాలయ శిక్షణ కళాశాలను ప్రారంభిస్తూ అన్నారు.

కళాశాల ప్రారంభోత్సవం లోనున తెనాలి కెనెన్యూడివిజనల్ ఆఫీసరు శ్రీ కె. సత్యనారాయణగారు జాతీయ జెండా నెగురవేశారు. విద్యార్థులు కొందరు జాతీయ గీతాన్ని ఆలపించారు. ఆహ్వాన సంఘాధ్యక్షులు, శాసనసభ సభ్యులు అయిన శ్రీ పి. శ్రీరాములుగారు పెదపాలెం పౌరుల తరఫున శ్రీ రాజలింగంగారికి సన్మానపత్రం సమర్పించారు.

కళాశాల డైరక్టరు, ఆంధ్రదేశ గ్రంథాలయ కార్యదర్శి అయిన శ్రీ పాతూరి నాగభూషణంగారు నివేదికను చదివారు.

శరణు రామస్వామి చౌదరిగారు ఉపన్యసిస్తూ వీరేశలింగం పంతులుగారి కాలమునుండి గ్రంథాలయోద్యమాల చరిత్రను విపులీకరించారు. తర్వాత శ్రీయుతులు అయ్యంకి వెంకటరమణయ్య, శాసనసభ్యులు శ్రీ నాగిశెట్టి వెంకయ్యగార్లు మాట్లాడారు.

## సభలు సమావేశాలు

దివితాలూకా వ్యవసాయకూలీ మహాసభ నాగాయలిప్పలో మే 30, 31 తేదీలలో జరుగుతుంది.

# కాంగ్రెసు ముసుగులో పెత్తందార్ల దౌర్జన్యం

## నిరసనగా కొణిజర్ల కాంగ్రెసు కార్యదర్శి రాజీనామా

ఖమ్మం, మే 20

ఖమ్మం తాలూకా కొణిజర్లలో ఇటీవల కాంగ్రెసు ముసుగులో కొందరు పెత్తందార్లు అచ్చటి ప్రజలపై జరిపిన దౌర్జన్యకాండకు నిరసనగా గ్రామ కాంగ్రెసు కమిటీ కార్యదర్శి శ్రీ కనికిచర్ల గురవయ్యగారు తమపదవికి రాజీనామా ఇచ్చారు.

కొణిజర్లలో ఇటీవల పంచాయితీ ఎన్నికలు జరిగాయి. కమ్యూనిస్టు అభ్యర్థులు పూర్తి విజయం పొందటంతో కాంగ్రెసు పెత్తందార్లు కొందరికి కంటగింపు కలిగి, శ్రీరామనవమి రోజున ప్రజలు జరుపుకుంటున్న ప్రభబండి ఊరేగింపుపై రాళ్ళవర్షం కురిపించారు. కొందరిని తీవ్రంగా గాయపరిచారు. పైపెచ్చు ప్రజాసేవకులపై కేసు నొకదాన్ని బనాయించారు.

శ్రీ గురవయ్యగారు ఇది మంచి పద్ధతి కాదని, ప్రజల సానుభూతిని కోల్పోవటానికి మాత్రమే తోడ్పడుతుందని అగ్రనాయకులకు వచ్చి జెప్పేందుకు ప్రయత్నించి, అది ఫలించని కారణంగా రాజీనామా పత్రం దాఖలుచేసినట్లు తెల్పుతోంది.

శ్రీ గురవయ్య తమ రాజీనామా పత్రం నకలుతో బాటు పత్రికా ప్రకటన కూడా చేశారు. వ్యక్తిగత తగాదాలు, అల్లర్లు, కొట్లాటలు పుట్టించేందుకు కాంగ్రెసు వాయకత్వం పూనుకొన్నదని ఆ ప్రకటనలో నిరసించారు.

## మాటతప్పిన మేనేజిమెంటు

### పెద్దపల్లిలో ముగ్గురు కార్మికుల తొలగింపు

పెద్దపల్లి, మే 20

సమ్మె అనంతరం ఏ కార్మికుణ్ణీ పనినుండి తొలగించబోమని మాట ఇచ్చిన హీరాచంద్ పున్నంచంద్ ఫ్యాక్టరీ మేనేజిమెంటు ముగ్గురు కార్మికులను తొలగించింది.

ఈనెల 7-8 తేదీల్లో జరిగిన కన్సీలియేషన్ సందర్భంలో యూనియన్ తరఫున ఏ కార్మికుణ్ణీ సమ్మె అనంతరం పనినుండి తొలగించకూడదని మరతు విధించింది. ఈ మరతును మేనేజిమెంటు అంగీకరించిన ఫలితంగా యూనియన్ సమ్మెను నిలుపుదలచేసింది. మేనేజిమెంటు మరతును ఉల్లంఘించి ఇద్దరు స్త్రీలతో సహా ముగ్గురు కార్మికులను పనినుండి తొలగించింది.

## శ్రీ పేములపల్లి రామబ్రహ్మంగారికి జోహార్లు

నాగాయలిప్ప, మే 22

కృష్ణాజిల్లా దివితాలూకా నాగాయలిప్ప గ్రామంలో కమ్యూనిస్టుపార్టీకత 9 సంవత్సరాలుగా అండగా ఉంటూవున్న శ్రీ పేములపల్లి రామబ్రహ్మంగారి అకాల మరణంపట్ల గ్రామ కమ్యూనిస్టు కమిటీ సంతాపాన్ని ప్రకటించింది.

శ్రీ రామబ్రహ్మంగారు 16 వ తేదీ రాత్రి మరణించారు. వీరి కుటుంబం కత 9 సంవత్సరాలనుండి పార్టీకి అండగా ఉంటోంది. 1948లో ప్రభుత్వం అమలు జరిపిన నిర్బంధ విధానానికి వీరి కుటుంబంకూడా తీవ్రంగా గురైంది. వాటినుండి శ్రీ రామబ్రహ్మంగారుమానసిక బాధకు, తద్వారా గుండె బలహీనతకు గురైనారు. వీరి కుటుంబం కమ్యూనిస్టుపార్టీకి రు. 25/లు విరాళంగా ఇచ్చింది.

## గార్లపాడు

శ్రీకాకుళంజిల్లా పాలకొండ్ల తాలూకా గార్లపాడులోని పేదగీతు ఒకరు వివాహసందర్భంలో కమ్యూనిస్టు పార్టీ నిధికి ఒక మామాయి ఇచ్చారు.

# సిర్పూరులో మరో 200 మంది కార్మికులసస్పెన్షన్

## ఆదిలాబాద్ జిల్లా కమ్యూనిస్టుకమిటీ నిరసన

బెల్లంపల్లి, మే 18

సిర్పూరు పేపరుమిల్లులో, సిర్‌సిల్కు ఫ్యాక్టరీలో పని చేస్తున్న కార్మికులను గత నెలలో బిర్లా మేనేజిమెంటు నిరుద్యోగులుగా చేసింది. ఈ సందర్భంలో ఆదిలాబాదుజిల్లా కమ్యూనిస్టుకమిటీ మేనేజిమెంటు చర్యకు నిరసనను తెలియజేస్తూ క్రింది విధంగా ప్రకటించింది.

సిర్పూరు మిల్లులలోని కార్మికులపైన బిర్లా మేనేజిమెంటు తీవ్రతరం చేస్తున్న నిర్బంధాల వల్ల కార్మికులు చాల అసంతృప్తి చెందుతున్నారు. ఇంతకు పూర్వం కొందరిని సస్పెండు చేయటమే కాక గత నెలలో అలస్యంగా వచ్చారనే సాకుతో పేపరు మిల్లునుండి 70 మందిని, సిర్‌సిల్క్ ఫ్యాక్టరీనుండి 187 మందిని మేనేజిమెంటు సస్పెండు చేసింది. వీరుగాక మరో 8 మందిని పూర్తిగా తొలగించింది. ఇది వరకే కొంతమంది యూనియన్ నాయకులను జైల్లో పెట్టించటమే గాక యిటీవల కార్మిక నాయకులు సోమేశ్వరరావుగారిని అకారణంగా అరెస్టుచేసి డిటైన్ చేయించింది. మరో 12 మంది కార్మికులను కూడా అరెస్టు చేయించింది. కాని వీరు తర్వాత విడుదల చేయబడ్డారు.

రెండోవైపు కార్మికులపైన పని భారం పెద్ద ఎత్తున పెంచటం జరిగింది. కంట్రాక్టరు మిల్లులో పెద్ద పనులు తీసుకొంటూ, కూలీలకు రోజుకు 1-1-0 మాత్రమే చెల్లిస్తున్నాడు. కూలి డబ్బుకూడా సమయానికి యివ్వటం లేదు.

పీలింగ్ సెక్షనులో జామకాయ పీస్ రేట్లున్నవిధాన, గుడ్డ ఉత్పత్తి లెక్కలనుబట్టి అందరికీ సరిగ్గా కూలీఇవ్వటం లేదు. ఈ సెక్షనులో పని చేస్తున్న వారికి మనిషికి నెలకు రు 125/- ఇస్తామని ఇతర కేంద్రాలనుండితీసుకొచ్చిన కార్మికులకు నెలకు రు. 80 - 40 మాత్రమే యిస్తున్నారు. స్పిన్నింగ్ సెక్షన్‌లో ఒకేపని చేస్తున్నవారికి తరతమ భేదాలతో జీతాలిస్తున్నారు. అంటే కొందరికి రు. 100-110 ఉంటే మరికొందరికి రు. 50-60 మాత్రమే యివ్వటం జరుగుతున్నది. వీరు కొత్త వారనే సాకుతో తక్కువజీతం యిస్తున్నామని అంటున్నారు.

పోతే మధ్యతరగతి కార్మికుల సమస్యల గురించి యూనియన్ అసలే పట్టించుకోవటంలేదు. వీరసేక సమస్యలు ఎదుర్కొంటున్నారు. కార్మికుల్లో మూడవవంతు మందికి మాత్రమే క్వార్టర్లున్నవి. తక్కిన వారంతా గుడిసెల్లో నివసిస్తున్నారు. వీరికి నీళ్ళ సప్లయి కూడా సరిగ్గా లేదు. ఎఫ్. క్వార్టర్లలో లైట్లు వీర్పాటు అసలే లేదు.

ఇదిలా ఉండగా కార్మికులకు చీటికి మాటికి వార్నింగ్ లెటర్లు ఇవ్వడం, సస్పెండు చేయడం పరిపాటియైపోయింది. కార్మికుల్లో కుల, మత, జాతి విద్వేషాలు రెచ్చగొట్టి కార్మికులమధ్య ఐక్యత లేకుండాచేస్తున్నారు. అనేక సంవత్సరాలనుండి పనిచేస్తున్న స్థానిక కార్మికులను తగ్గించుటకు తీవ్ర ప్రయత్నం జరుగుతున్నది. ఇవన్నీ పారిశ్రామిక అశాంతిని రేకెత్తించేందుకు దోహదకారి అవుతున్నాయి.

పరిస్థితులు విషమించక ముందే కార్మికుల స్థితిగతులను వెంటనే బాగుపర్చి, వారి యిబ్బందులను దూరం చేయాలని కోరుతున్నాము. ఈ పరిస్థితుల్లో కార్మికుల మేలు కోరే వారందరూ రాజకీయ విభేదాలతో నిమిత్తం లేకుండా ఐక్యంగా పని చేయాలని కోరుతున్నాము.

## డిప్యూటీ కలక్టరు ఉత్తర్వు ఖాతరుచేయని పంచాయితీ అధ్యక్షుడు

జోర్డన్‌కిల్లు, మే 18

మదనపల్లిజిల్లా జోర్డన్‌కిల్లు పంచాయితీబోర్డు సభ్యులు శ్రీ మోపెంపూడి లక్ష్మీనారాయణగారి లా ప్రకటిస్తున్నారు:

జోర్డన్‌కిల్ మామూలు పట్టణము అయినా గుంచీల పెట్టుకొను స్థలము వసూలు రు. 50 నుండి 30వరకు కిరాయిపట్టవలసివస్తున్నది. యింత కిరాయి ఏ పట్టణములోని మున్సిపాలిటీలు కూడా విధించుట లేదు. గత డిసెంబరు నెలలో గుంచీల స్థలములు హెచ్చుజేయుటకు పంచాయితీ అధ్యక్షులు కిరాయిదార్లకు నోటీసు యిచ్చినారు. కిరాయిదార్లు డిప్యూటీ కలెక్టరు వద్ద అప్పీలు చేసుకొని స్టే ఆర్డర్ పొందినారు. మళ్ళీ ఈ నెల 8వ తేదీ గుంచీల స్థలము హెచ్చుజేయబడును అని అధ్యక్షుడు ప్రకటించినారు. దానిపై కిరాయిదార్లు మళ్ళీ డిప్యూటీ కలెక్టరుకు దరఖాస్తులు యిచ్చిన ఫలితంగా వారు గుంచీల హెచ్చుజేయవలదని, యీ విషయము కొత్త కమిటీ చూచుకొనగలదని పంచాయితీ అధ్యక్షునికి ఉత్తర్వుచేశారు. కాని దీనిని ధిక్కరించి 8వ తేదీన హెచ్చుజేసినారు. కిరాయిదార్లు హెచ్చుజేయలేదు. ఈ హెచ్చుజేయుటయే కాక, దానిని అంగీకరించవలదని పై అధికారులను, స్థానిక సంస్థల మంత్రికి టెలిగ్రాములు యివ్వబడినవి— కాని దరఖాస్తులనిమిత్తమై మంత్రిగారు ఏమీ చర్యతీసుకొనలేదు.

పట్టణకమిటీ ఎన్నికల కార్యక్రమము ప్రకటించినారు కావున తక్షణం పంచాయితీ బోర్డును స్వాధీనము చేసుకొని న్యాయముగా ఎన్నికల కార్యక్రమము నడిపించాలని కోరుచున్నాను.

## నెల్లూరు, కోవూరు బంజరు సాగుదార్లు

### తొలగింపు ప్రయత్నం విరమించుకోవాలని విజ్ఞప్తి

నెల్లూరు, మే 19

నెల్లూరు, కోవూరు తాలూకాలలో గతపదిపదిహేనుసంవత్సరాలుగా చెరువు లోతట్టు బంజరుభూములను సాగుచేస్తున్నవారిని తొలగించే ప్రయత్నం విరమించుకోవాలని కోరుతూ ఈ నెల 14వ తేదీ జిల్లా వ్యవసాయకూలీసంఘం కార్యవర్గ సమావేశంలో తీర్మానించారు.

వ్యవసాయకూలీ ముఖ్య కార్యకర్తలు కూడా సమావేశానికి హాజరయ్యారు. శ్రీ పి. వేణుగోపాలంగారు అధ్యక్షతవహించారు. జిల్లా సంఘ కార్యదర్శి శ్రీ కాలేషాగారు నివేదిక సమర్పించారు.

నిరుపయోగమైన చెరువు లోతట్టులను, ఎఫ్. టి. ఎల్. పై భాగంలోని బంజర్లను సాగుదార్లకు పట్టాలిప్పించాలని సమావేశంవారు కోరారు.

## కమ్యూనిస్టుపార్టీనిధికి వధూవరుల కానుకలు

విజయవాడ, మే 21

శ్రీ తొట్టెంపూడి పూర్ణచంద్రరావుగారు తమ వివాహ సందర్భంలో పోడవరం గ్రామ కమ్యూనిస్టుకమిటీకి రు 15/-లు విరాళంగా ఇచ్చారు. శ్రీ అవిర్నేని నాగేశ్వరరావుగారు తమ వివాహ సందర్భంలో రు 3/- లు విరాళంగా యిచ్చారు.

### రాపర్ల

ఒంగోలు తాలూకా రాపర్ల గ్రామంలో 15 వ తేదీన జరిగిన తమ వివాహసందర్భంలో కంగి రాములు - వాకా సుబ్బమ్మగార్లు తాలూకా కమ్యూనిస్టు కమిటీకి రు 10/- లు విరాళంగా ఇచ్చారు.

### ఇందుపల్లి

పాలకుడు నారాయణదాసుగారి కుమార్తె ఆండాలమ్మ - కడ్డె వెంకట్రామయ్యగార్ల వివాహ సందర్భంలో రు 25/- లు కమ్యూనిస్టుపార్టీ నిధికి విరాళమిచ్చారు.

### కైకలూరు

ఈనెల 17 వ తేదీన జరిగిన తమ వివాహ సందర్భంలో దేవి కుమారి, అడ్డుమల్లి బాబికామయ్యగార్లు కమ్యూనిస్టు పార్టీ నిధికి రు 10/- లు విరాళంగా ఇచ్చారు.


అన్ని చర్మ వ్యాధులకు

కెంప్ వారి ఒరిజినల్

తామర మందునే వాడండి

కెంప్ అండ్ కో లిమిటెడ్

మందులు తయారు చేయువారు

బొంబాయి, కలకత్తా, ఢిల్లీ, మద్రాస్.



**Andhra University**

**The Jeypore Vikram Deo College of Science & Technology**

Applications for admission will be received upto 8th June, 1956. The number of seats for admission into the B. Sc. (Hons.) and M Sc courses in Chemical Technology for students of different States is mentioned below

B. Sc. (Hons) Technology with Sugar or Electro-Chemical Technology as special subject and M. Sc. Technology (with Sugar or Electro-Chemical Technology or Chemical Engineering as special subject)

| | |
|---|---|
| Bihar | 2 seats |
| Orissa | 2 seats |
| Madras | 1 seat |
| Unreserved | 1 seat |
| Total | 6 seats |

B. Pharm and M Pharm (with Foods, Drugs and water or Manufacture of Pharmaceuticals and Fine Chemicals as special subject)

Six seats are alloted jointly to the following States.

| | | |
|---|---|---|
| 1 Assam | 2 West Bengal | 3 Bihar |
| 4 Orissa | 5 Pepsu | 6 Jammu & Kashmir |
| 7 Madhya Bharat | 8 Sourashtra | 9 Madhya Pradesh |
| 10 Mysore | 11 Hyderabad | 12 Part 'C' and 'U' States |

Minimum qualifications for admissions are

I (i) B. Sc. (Hons) Technology A pass in the Intermidiate examination (equivalent to the Intermidiate Examination of the Andhra University) in first Class with Mathematics, Physics and Chemistry under Part II, or a pass a the first appearance in that examination with a distinction at least in Chemistry

(ii) M. Sc. Technology With Sugar or Electro-Chemical Technology or Chemical Engineering as a special subject; B Sc (Hons) Technology of Andhra University.

II (i) B. Pharm A Pass in the Intermidiate Examination (equivalent to the Intermidiate examination of the Andhra University in I Class with Chemistry, Physics and Mathematics or Biology or Botany or Zoology under Part III or a pass at the first appearance in that examination with a distinction at least in Chemistry.

(ii) M. Pharm with Foods, Drugs and Water of Manufacture of Pharmaceuticals and Fine Chemicals as special subjects B. pharm of this University

If the requisite number of qualified students is not forth-coming from any State the seats ear marked for it may be alloted to students for the adjoining areas

For detailed prospectus and application forms for admission apply to the Principal, University Colleges, Waltair, enclosing a self-addressed envelope of the size 10" ×4" bearing ONE ANNA postage stamp

Waltair. K. RANGADHAMA RAO. PRINCIPAL.


## భద్రతా సమితికి అల్జీరియా సమస్య

### సిరియా ప్రధాని ప్రకటన

లండన్, మే 23

అల్జీరియా సమస్యను ఐ. రా. స. భద్రతా సమితిలో లేవనెత్తడానికి కృషి జరుగుతూందని సిరియా ప్రధాని సయ్యద్ ఎల్ ఘూజీ నిన్నరాత్రి డమాస్కస్‌లో తెలియజేశారు.

అల్జీరియాలో అనవసరమైన రక్తపాతాన్ని అరికట్టే ఉద్దేశంతోనే, అల్జీరియా సమస్యను జనరల్ అసెంబ్లీలో కాక, భద్రతా సమితిలోకి తీసుకు రావడానికి నిశ్చయించామని ఆయన తెలిపారు.

## రేడియో

మే 27 ఆదివారం

**విజయవాడ: (357.1 మీటర్లలో)** ఉదయం: 6.50 స్వాగతము; 6.55 ప్రసారవిశేషాలు; 7.0 తెలుగున వార్తలు, 7.15 మద్రాసు బి వరె, 8.0 ఆంగ్లమున వార్తలు 1.0 మద్రాసువరె; 1.30 మద్రాసు బి వరె, 1.40 హిందీలోవార్తలు 1.50 తెలుగున వార్తలు 2.0 మద్రాసు వరె, 2.15 ఆటవిడుపు; 5.30 చీరాల వెంకటేశ్వర్లు, 6.0 స్థానిక ప్రకటనలు; 6.5 ప్రాంతీయవార్తలు; 6.15 గ్రామస్థులకు; రామనగర నాటకం నిర్వహణ: ప్రయోగ, 7.0 తెలుగున వార్తలు; 7.15 గ్రామస్థులకు, రామనగర నాటకం (రెండవభాగము); 7.30 ఎ. వి. ప్రసాద్, 7.45 జర్నలి - నాటికి; (హిందీ), 8.0 చీరాల వెంకటేశ్వర్లు, 8.45 వాద్యసంగీతం, 9.0 ఆంగ్లమున వార్తలు 9.15 ఎ. వి. ప్రసాద్, 9.50 శ్రోతలకోరికపాటలు 10.0 సమాప్తి.

**మద్రాసు బి. (211.8 మీటర్లలో)** ఉదయం: 6.50 స్వాగతం; 7.0 తెలుగున వార్తలు; 7.15 ఉదయరాగం; 8.0 ఆంగ్లమున వార్తలు; 1.0 మద్రాసు ఎ వరె, 1.30 ఆంగ్లమునవార్తలు 1.40 గీతమాలిక, 1.50 తెలుగున వార్తలు 2.0 వేణువు, 2.15 ఆటవిడుపు; 5.0 మద్రాసు ఎ వరె, 5.50 స్థానిక ప్రకటనలు; 6.0 ఆంగ్లమున వార్తలు 6.5 ప్రాంతీయవార్తలు 6.15 గ్రామస్థులకు; రామనగర నాటకం నిర్వహణ ప్రయోగ; 7.0 తెలుగున వార్తలు; 7.15 గ్రామస్థులకు; రామనగర నాటకం (రెండవ భాగము); 7.45 మద్రాసు ఎ వరె, 8.30 ఢిల్లీ వరె, 9.0 ఆంగ్లమునవార్తలు; 9.15 బుద్ధుని అడుగుజాడల్లో- అశ్వఘోష, రూపక కార్యక్రమము, 10.15 సమాప్తి.

**హైద్రాబాద్: (411.0 మీటర్లలో)** ఉదయం: 6.45 బుద్ధచరిత్; 7.0 తెలుగున వార్తలు; 7.15 కర్ణాటక సంగీతపాఠం; 7.45 కన్నడ వార్తలు; 8.0 ఆంగ్లమున వార్తలు; 8.15 హిందీలో వార్తలు 8.30 ఆకాశవాణి; 9.15 బాలవినోదం; 10.0 గీతావళి; 10.15 కె. వరలక్ష్మి; 12.30 ఫిల్మ్‌గానే; 12.50 మరాఠీ వార్తలు 1.0 గీతమంజరి; 1.50 తెలుగున వార్తలు 5.30 భజన్; 6.0 మ. కార్యక్రమం; 6.30 భావ్ సంభోజ్; 6.40 స్థానిక ప్రకటనలు 6.45 గ్రామసీమ; 7.0 తెలుగున వార్తలు; 7.15 గ్రామసీమ, 7.45 ఫజలీ; 8.0 పత్రికల పరిశీలన: అడవిపక్షులను భద్రపరచుట-ప్రసంగం; 8.15 వాద్యగ్రాలు 8.45 ఆర్. అనంతకృష్ణన్ 9.0 ఆంగ్లమున వార్తలు; 9.15 ఉర్దూలో వార్తలు 9.45 ఆర్. అనంతకృష్ణన్ 10.30 సమాప్తి.

# ఆంధ్రభూమిలో బుద్ధ జయంతి ఉత్సవాలు

## విజయవాడ, వరంగలు, కర్నూలు మొదలగుచోట్ల సభాసమావేశాలు

విజయవాడ, మే 24

ఆంధ్రదేశం అంతటా నేడు బుద్ధుని మహాపరినిర్వాణ జయంత్యుత్సవాలు జరిగాయి.

నేటి సాయంత్రం ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసు కార్యాలయమైన ఆంధ్ర రత్న భవన్‌లో శ్రీ అయ్యదేవర కాళేశ్వరరావు గారి అధ్యక్షతన బుద్ధజయంతి సభ జరిగింది. 300 మందికి పైగా సభకు హాజరైనారు.

అధ్యక్షులు ప్రసంగిస్తూ, బుద్ధుని శాంతి సందేశానికి నేటి ప్రపంచ పరిస్థితులలో ప్రత్యేక ప్రాధాన్యత కలదని వివరించారు.

ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ అల్లూరి సత్యనారాయణ రాజుగారు ప్రసంగిస్తూ, బుద్ధుడు ఒక గొప్ప విప్లవకారుడని, సమాజంలోని అన్యాయానికి, దోపిడీకి, దౌర్జన్యానికి వ్యతిరేకంగా ఆయన పోరాడాడని తెలియజేశారు. ఈ నాటికీ బుద్ధుని బోధనల కెంతో ప్రాధాన్యత ఉన్నదని, నేటి సమాజంలోని సాంఘిక, ఆర్థిక దోపిడీకి వ్యతిరేకంగా పోరాడుట ద్వారా బుద్ధుని బోధనలను ఆచరణలో పెట్టాలని తెలియజేశారు.

శ్రీ కోట వేంకటాచలంగారు ప్రసంగిస్తూ బుద్ధుడు మరణించి 2500 సంవత్సరాలైందని ప్రభుత్వం నిర్ణయించడం సరికాదని విమర్శించారు.

ఆలిండియా రేడియో విజయవాడ కేంద్రసలహాదారు శ్రీ పి.వి. లక్ష్మీకాంతంగారు ప్రసంగిస్తూ, బుద్ధ జయంతి తేదీనిర్ణయం సరికాదని విమర్శించారు. అందుకు పూర్వం జేజాలతోను, ఉపనిషత్తులలోను వున్నవాటిని మించి బుద్ధుడు కొత్తగా చెప్పుండేమీలేదని, ప్రభుత్వం ఇంత పెద్దఎత్తున ఎందుకీ ఉత్సవాలను చేస్తున్నదో తనకు అర్థం కావటంలేదని అన్నారు.

పిమ్మట విశాలాంధ్ర సహాయ సంపాదకులు శ్రీ ఏటుకూరి బలరామమూర్తిగారు ప్రసంగిస్తూ, తాత్విక రంగంలో బుద్ధుడు ప్రవేశపెట్టిన హేతువాద దృక్పథాన్ని వివరించారు. ప్రగతిశీలమైన బుద్ధుని బోధలు, ఆనాటి సమాజంలో అన్ని రంగాలలోను అభ్యుదయకరమైన మార్పులకు త్రోవ తీశాయని అన్నారు. కుల వ్యవస్థను ఖండించి, సర్వమానవ సమానత్వాన్ని బోధించిన బుద్ధదేశానికి నేటి పరిస్థితులలో పైతం విశేష ప్రాధాన్యత కలదని తెలియజేశారు.

శ్రీ మల్లెల శ్రీరామమూర్తిగారు కూడా బుద్ధదేశం యొక్క ప్రాశస్త్యాన్ని వివరించారు.

ఆ పిమ్మట బౌద్ధ బాహ్మణ బ్రహ్మశ్రీ దుగ్గిరాల బలరామకృష్ణశాస్త్రిగారు బుద్ధుని బోధలను గురించి హృదయగ్రాహియైన ప్రసంగం చేశారు.

అధ్యక్షులు సభను ముగిస్తూ, నిస్వార్థ ప్రజాసేవ చేయుటద్వారా బుద్ధుని బోధలను అంతా ఆచరణలో పెట్టాలని అన్నారు. అంతట సభ ముగిసింది.

### సామారంగం చౌక్‌లో సభ

నేటి ఉదయం గం. 8-30 లకు విజయవాడ సామారంగం చౌక్‌లో పాటి శ్రీరాములు సేవాదళం వారి ఆధ్వర్యాన గౌతమ కుల్‌డ్రింక్స్ పాలెంలో బుద్ధజయంతి సభ జరిగింది. శ్రీ మల్లెల శ్రీరామమూర్తిగారు సభకు అధ్యక్షత వహించారు.

శ్రీ అయ్యదేవర కాళేశ్వరరావు గారు బుద్ధుని జీవితవిశేషాలను వివరించి నేడు ప్రపంచాన్ని వేధిస్తున్న యుద్ధవాతావరణంలో, బుద్ధుని శాంతి సందేశం అత్యంత ప్రాధాన్యత వహిస్తోందని తెలియజేశారు.

'విశాలాంధ్ర' సంపాదకులు శ్రీ కంభంపాటి సత్యనారాయణగారు 2500 సంవత్సరాలనాడు బుద్ధుడు బోధించిన పంచశీలాలెంత ప్రాముఖ్యత వహించాయో, ఈనాటి అంతర్జాతీయ పరిస్థితులలో భారత - చైనా ప్రధానుల పంచశీలాలు అంత ప్రాముఖ్యతవహిస్తున్నాయని వివరించారు. ఆ నాడు బుద్ధుడు కర్తవ్యపథానికి వ్యతిరేకంగా పోరాడినట్లే, యీనాడుమనంఉన్నతి, తద్గాల దోపిడిని నిర్మూలించుటకు కృషి చేయాలని చెప్పారు.

శ్రీ కేసూరి రాధాకృష్ణమూర్తి, బుద్ధుని జీవిత సందేశాన్ని గురించి ఉపన్యసించారు. ప్రసంగించిన శ్రీ ఎలమంచిలి సూర్యారావు గారు అధ్యక్షులు.

పాకిస్థాన్ దేశంలో ఒక సామాన్య పాకిస్థానీ కుటుంబంలో పుట్టిన నేటి భారతదేశంలో గొప్ప మహాపురుషుడు జన్మించాడు. వర్ణవ్యవస్థకు, నిరంకుశ రాచరికానికి వ్యతిరేకంగా. బుద్ధుడు సర్వమానవ సౌభ్రాతృత్వాన్ని బోధించాడు. విప్లవకరమైన బుద్ధుని బోధనలు, పీడిత ప్రజానీకాన్ని ఆకర్షించాయి. బానిసలు, మాల మాదిగలు, స్త్రీలు, తరతర పీడిత ప్రజలు బుద్ధుని, నేల, సంఖ్యలో శాంతిమతాన్ని ఆదరించారు.

తాత్విక రంగంలో హేతువాదాన్ని బుద్ధుడు ప్రచారం చేశాడు. ఈ బోధనలు స్వేచ్ఛా ఆలోచనను ప్రోత్సహించి, వివిధ రంగాలలోను పునరుజ్జీవనానికి మార్గం సుగమం చేశాయి. నేటి ప్రపంచ పరిస్థితులలో బుద్ధుని శాంతి, విశ్వప్రేమ, సహజీవన సిద్ధాంతాలు విశేష ఆదరణ పొందుతున్నాయి.

"పాతకొత్తదనాల మధ్య తీవ్ర ఘర్షణ జరుగుతున్న నేటి భారతదేశంలో, ప్రగతిశీలమైన బుద్ధుని బోధనలకు ప్రత్యేక ప్రాధాన్యత ఉన్నది" అని బలరామమూర్తిగారు తన ప్రసంగంలో తెలియజేశారు.

### భారత విద్యార్థులకు ఇటలీ ప్రభుత్వ ఉచిత వేతనాలు

కర్నూలు, మే 22

ఇటలీ - భారత దేశాలమధ్య సాంస్కృతికి సంబంధాలను పెంపొందించడానికిగాను మూడు పోస్టు గ్రాడ్యుయేట్ తరగతులకు ఉచిత వేతనాలను యివ్వడానికి ఇటలీ ప్రభుత్వం నిర్ణయించింది. సైన్సు, ఇంజనీరింగ్, వ్యవసాయం కళలు, విద్యావిధానం మొదలైనవాటిలో విద్య అభ్యసించవచ్చు. వివరాలకు డైరెక్టర్ ఆఫ్ పబ్లిక్ రిలేషన్సు, గవర్నమెంట్ ఆఫ్ ఆంధ్ర, కర్నూలు వ్రాయాలి.

నాసిక్ రోడ్ జైలునుండి 30 మంది సంయుక్త మహారాష్ట్ర రాజకీయ ఖైదీలను విడుదల చేయాలని బొంబాయి ప్రభుత్వం ఉత్తరువు చేసింది.

# ఢిల్లీలో బుద్ధ జయంతి ఉత్సవాలు ప్రారంభం

## బుద్ధ స్మారక చిహ్నానికి ప్రధాని శంకుస్థాపన

న్యూఢిల్లీ, మే 23

బుద్ధుని 2500 మహాపరి నిర్వాణ జయంతి స్మారకానికి ప్రధాని నెహ్రూ నేడు శంకుస్థాపన చేయడంతో దేశంలో బుద్ధజయంతి ఉత్సవాలు ప్రారంభమయాయి.

జాతీయగీతవాద్యాల మ్రోగుతుండగా పాతకొత్తఢిల్లీలకు మధ్యగా వున్న ఒక తప్పు మీద ప్రధాని నెహ్రూ శంకుస్థాపన చేశారు.

ఆ సందర్భంలో ప్రధాని ప్రసంగిస్తూ ఇలా అన్నారు:

ప్రపంచం పరస్పర విరుద్ధ శక్తుల మధ్య ఛిన్నాభిన్నమౌతున్న ఈనాడు బుద్ధబోధనలను మననం చేసుకోవడం మంచిది.

ఇప్పుడు యుద్ధాన్ని గురించిన పెద్ద కబుర్లేకాదు, ప్రయత్నాలు కూడా సాగుతున్నాయి. పెద్దరాజ్యాలవారు క్రోధావేశాలతో ఒకరినొకరు తూలనాడు కొంటున్నారు.

భద్రజనితమైన ఈ శక్తి నిశాచరులు ఇలా పెంపొందినప్పుడుకూడా 2500 సంవత్సరాలనాటి ఆ శాంతిప్రేమల మృదు మధుర వాక్కు ప్రజా హృదయాలలో ప్రతిధ్వనిస్తూండడం నిజంగా చిత్రమే.

ప్రపంచంలో ఎంతకుంగు మహాసేనానులు ఉద్భవించలేదు. ఎందు విశాలభూఖండాలను జయించి వారి కాలంలో గొప్ప కీర్తి ప్రతిష్ఠలు సాధించుకొన్నారు. కాని అలాంటివారినందర్నీ ప్రపంచం మరిచిపోయింది. కాని ఈ మృదువాక్కు - ఈ బుద్ధ మార్గం నేటికీకూడా మన చెవులలో ప్రతిధ్వనిస్తోంది. అయినా వేలాది సంవత్సరాలనుంచి దీన్ని మనం అవగతంచేసుకొనలేకపోవడంవల్లా దీన్ని పూర్తిగా నేర్చుకొనలేక పోవడంవల్లా మనం అప్పుడప్పుడు సిగ్గిలవలసి వస్తుంది. అయినప్పటికీ భారతమాత ఉత్తమపుత్రుడైన బుద్ధుణ్ణి స్మరించడంవల్ల మేలే జరుగుతుంది.

ఈ స్మారక చిహ్నానికి అనేక నమూనాలు వచ్చాయి. కాని యింతవరకూ ఏ నమూనానూ ఇదమిత్థమని నిర్ణయించలేదు. ఏమైనా బుద్ధభగవానునికి నిర్మించే స్మారకం నిరాడంబరమైనదిగా, ఉదాత్తమైనదిగావుండాలని దానికి పెద్ద అలంకారాలు అక్కర లేదనీ అని మాత్రం నిర్ణయించాం.

బుద్ధునికిగాని, గాంధీకిగాని స్మారకాన్ని నిర్మించేటప్పుడు దానికి లౌకిక ఆడంబరాలను చేర్చడం సుంచిదికాదు. ఈ మహాపురుషుల ఔన్నత్యం వేరు విధమైనది.

బౌద్ధమతంమీద నమ్మకం వున్నా లేకపోయినా అందరియీదాకూడ బుద్ధ ప్రవచనాల ప్రభావ ముద్రపడింది. ఆయనఅందరికీ సమాజఉపదేశించాడు. అందుకనే మనమంతా బుద్ధబోధలకు ఆకర్షితులుకావాలన్నాం.

బుద్ధుని బోధనలనూ అభిప్రాయాలనూ ప్రపంచం ఏకీకృతిపాటిఅర్థంచేసుకున్నా దానివల్ల మనకూ ప్రపంచానికీ కూడా మేలుకలుగుతుంది అని ప్రధాని తనప్రసంగాన్ని ముగించారు

ఉపరాష్ట్రపతి రాధాకృష్ణన్‌తోలుత ప్రధాని స్వయంగా ఇస్తూ బుద్ధుడు ఈదేశం వాడనీ, అతడిక్కడి మట్టి వాతావరణంలోనే బుద్ధుడ్ని జ్ఞానబోధ చేశాడనీ చెప్పుకొనడం మనకు గర్వకారణం అన్నారు.

ఆయనను గురించి మనం ఆలోచించినకొలదీ ఆయన ప్రతితరానికీ సహచరుడుగా గోచరిస్తాడని శ్రీ రాధాకృష్ణ అన్నారు.

# ఘాటీపేట సమ్మె విరమణ

హైదరాబాదు, మే 23

మధ్యప్రదేశ్ పికింద్రాబాద్ మండలంలో పదిరోజులుగా ఫైర్‌మన్‌లు సాగిస్తున్న సమ్మెను నేటితో విరమించారు.

సమ్మెచేస్తున్న కార్మికుల ప్రతినిధులు వారి నాయకునితో సహా నేటి మధ్యాహ్నం రైల్వే అధికారులను కలుసుకొని తాము సమ్మె విరమిస్తున్నట్లు తెలియపరిచారు.

ఈ నిర్ణయాన్ని సమ్మెకేంద్రాల కన్నింటికీ వెంటనే తెలియచేశారు.

గ్రాండ్ ట్రంక్ ఎక్స్‌ప్రెస్ రేపటినుంచీ మామూలుగా ఘాటీపేట మీద నుంచే వెళుతుందని రైల్వే అధికారులు ప్రకటించారు. సాధ్యమైనంత త్వరలో పాసింజరుగూడ్సు బండ్లు యథాప్రకారం నడుస్తాయన్నారు.

# కర్నూలు ఫుట్‌బాల్ పోటీలో కాకినాడ జట్టు గెలుపు

కర్నూలు, మే 24

నిన్న సాయంత్రం ఇక్కడ జరిగిన కస్తూరిబాయి గోల్డుకిప్ ఫుట్‌బాల్ టోర్నమెంటులో కర్నూలు జట్టుపై కాకినాడ పెదకాపు సెమోరియల్ టీము రెండు గోలు లతో గెల్చింది. పెదకాపు టీము ఆట అన్ని విధాల పైచేయిగా వుంది. దెబ్బ కాసుకొనే విధానం ప్రశంసనీయంగా వుంది. ఇందులో శ్రీ చామంటి, శ్రీ పోతా రెడ్డిగార్లు చాల ప్రముఖంగా వున్నారు. సెంటర్ ఫార్వర్డ్ శ్రీ కాంతారావు మొదటిగోలు కొట్టారు. రైట్ అవుట్, మోహన్ పెనాల్టీకిక్‌ను రెండవగోలుగా కొట్టారు.

ప్రేక్షకులు ఆటస్థలమంతా నిండిపోయారు. ఆంధ్ర, హైదరాబాద్, మైసూరు రాష్ట్రాలనుండి ఈ పోటీలో పాల్గొనడానికి 15 టీములు వచ్చాయి.

ఫైనలు ఆటలో నెగ్గిన టీము కాకినాడ శ్రీ పోతా రెడ్డిగారికి స్థానిక సంస్థల మంత్రి శ్రీ ఎ. బి. నాగేశ్వరరావుగారు ట్రాఫీని యిచ్చారు. నెగ్గిన టీము ఆటగాళ్లందరికి మెడల్సు యిచ్చారు.

# ఢిల్లీ ఆంధ్రస్కూల్ వార్షికోత్సవం

న్యూఢిల్లీ, మే 16

ఢిల్లీ ఆంధ్రస్కూలు వార్షికోత్సవము 18 వ తేదీ ఆదివారంనాడు ఢిల్లీ చీఫ్ కమిషనర్ శ్రీ సి. ఎస్. పండిట్ ఆధ్వర్యాన జరిగింది. సుప్రీంకోర్టు జడ్జి శ్రీ గజేంద్రగడ్కరగారు, ఆంధ్రస్కూలు స్థాపనలో ప్రధానపాత్ర వహించిన శ్రీమతి దుర్గాబాయమ్మగారు వేదిక నలంకరించారు.

శ్రీయుతులు దేశముఖ్, తేళ్నేటి విశ్వనాథం, చావలి హనుమంతరావు వగైరా ప్రభృతులు హాజరయ్యారు.

ఈ పాఠశాల 1954 లో 35 విద్యార్థులతో ప్రారంభమైంది. నేడు సుమారు 850 మంది విద్యార్థులున్నారు. హెడ్‌మిస్ట్రెస్‌తో సహా 11 మంది ఉపాధ్యాయులున్నారు.

ప్రస్తుతం ఈపాఠశాల మాధ్యమిక పాఠశాలగా నడుపబడుతూంది. వచ్చే సంవత్సరాంతానికి ఉన్నత పాఠశాలగా నడపాలని తాము సిద్ధమవుతున్నామని ప్రధానోపాధ్యాయిని తన నివేదికలో తెలియచేసింది.

అధ్యక్షోపన్యాసానంతరం పిల్లలు పిల్లలకు కొలాటం, విచిత్ర వేషాలు, పాటలు, నాటకాలు ప్రదర్శించారు

ఈ పాఠశాల నిర్వాహణ ఖర్చులు నూటికి 90 వంతులు ఢిల్లీ ప్రభుత్వం భరిస్తుంది. మిగతా 10 వంతులు పాఠశాల నిధులనుంచి తీసుకొంటారు. విద్యార్థుల పౌరక్యంకోసం గెడ్డు బస్సుల నిమిత్తం ఆంధ్ర ప్రభుత్వం 26 వేల రూపాయలు మంజూరు చేసింది.

ఆంధ్ర మంత్రివర్గం ఉన్నపుడు ఆంధ్రప్రభుత్వం లక్షాయాభైవేల రూపాయలిచ్చి, ఈ పాఠశాల భవన నిర్మాణానికి తోడ్పడిన విషయం పాఠకులకు విదితమే. (వి. వి.)

మద్రాసు నగరంలో ఈ సంవత్సరం ఆఖరుకు మరో వంద బస్‌లను ప్రవేశపెడతారు. ప్రస్తుతం 250 బస్‌లు నగరంలో తిరుగుతున్నాయి.

# రాజ్యసభలో ప్రతిపక్షంగా కమ్యూనిస్టుపార్టీ

## రెండేండ్ల అనంతరం మంత్రి

న్యూఢిల్లీ, మే 16

నిన్నటినుంచి కమ్యూనిస్టు సభ్యులు మరల ప్రతిపక్ష స్థానాన్ని స్వీకరించారు.

రెండు సంవత్సరాలక్రితం శ్రీ వి. కె. ధగే నాయకత్వాన ఏర్పడిన డెమోక్రటిక్ పార్టీ సంఖ్యాబలంలో కమ్యూనిస్టు పార్టీని మించటంతో కమ్యూనిస్టులు ఆ స్థానాన్ని ఖాళీ చేసి డెమోక్రటిక్ పార్టీకి ఇవ్వాల్సివచ్చింది.

ఆసమయంలో అప్పటికమ్యూనిస్టు పార్టీ నాయకుడు శ్రీ సుందరయ్యగారు రాజ్యసభ అధ్యక్షునికి ఒకలేఖ వ్రాస్తూ, డెమోక్రటిక్ పార్టీని ప్రధాన ప్రతిపక్షంగా గుర్తించటం సరికాదని, పార్లమెంటు లెక్కలు పలుకూడా పార్టీ నిర్మాణం వుంటే తప్ప, ఆ పార్టీని పార్లమెంటులో పార్టీగా గుర్తించబోమని లోక్‌సభ స్పీకర్ గ్వగ్లీకు మవలంకర్ చేసిన నిర్ణయాన్ని ఉదహరించి, ఇదే సూత్రాన్ని రాజ్యసభలోకూడా అనుసరించి, కమ్యూనిస్టుపార్టీకి ప్రతిపక్ష స్థానాన్ని కేటాయించాలని అభ్యర్థన చేశారు. దీనికి జవాబుకూడాలేదు.

ఇటీవల రాజ్యసభకు జరిగిన ఎన్నికల్లో డెమోక్రటిక్ పార్టీ సంఖ్యాబలం తగ్గటం, కమ్యూనిస్టుపార్టీ సభ్యులసంఖ్య హెచ్చుటమూలంగా, తిరిగి ప్రతిపక్ష స్థానాన్ని ఆక్రమించటానికి హక్కు ఏర్పడింది.

కాని రాజ్యసభ కాంగ్రెసుపార్టీ బాధ్యులు కమ్యూనిస్టులకు ఈ స్థానం దక్కకుండా చేయటానికి నీచమైన పద్ధతులు అవలంబించటం ప్రారంభించారు. స్వతంత్రులుగా ఉంటున్న కొంతమంది సభ్యులను ధగేపార్టీలో చేరమని, అలా చేరకపోయినపక్షంలో కమ్యూనిస్టులు ఆ స్థానాన్నాక్రమిస్తారని, కమ్యూనిస్టులుబాధ్యతరహితంగా ఉంటారు కాబట్టి, బాధ్యతగల ప్రతిపక్షం ఏర్పడాలంటే ధగే పార్టీలో చేరమని ఒత్తిడి తీసుకొని రావటం ప్రారంభించారు.

ఈ ఉద్దేశం నెరవేరటం కోసం తమపార్టీలో నుంచి క్రమశిక్షణ చర్య తీసుకొని వెళ్లగొట్టిన వారిని కూడా ధగే పార్టీలో చేరమని ఆడగటానికి వెనుదీయలేదు. ఉదాహరణకు తిరువాన్కూర్ - కొచ్చిన్ నుంచి ఎన్నుకోబడిన సి. నారాయణపిళ్ళే అనే మాజీ కాంగ్రెసు సభ్యుణ్ణి ఈ విషయంలో కదిలించినపుడు "బాధ్యతాయుతమైన ప్రతిపక్షం ఏర్పడాలని మీ కంతగా ఉన్నపుడు కాంగ్రెసునుంచి రాజీనామా చేసి ప్రతిపక్షంలో చేరరాదా? అని మొఖంమీదనే అన్నారట. ఇటువంటి ప్రయత్నాలను తీవ్రంగా నిరసిస్తూ ఆయన నెహ్రూకు ఒక లేఖ కూడా వ్రాసారని తెలుస్తోంది.

ప్రయత్నాలన్నీ విఫలమవటంతో కమ్యూనిస్టుపార్టీకి ప్రతిపక్ష స్థానాలను కేటాయించవలసి వచ్చింది.

# రష్యా సాయుధ బలాల తగ్గింపుపై ఐసెన్‌హోవర్ వ్యాఖ్య

వాషింగ్టన్, మే 23

తన సాయుధ బలాల్లో 12 లక్షల మందిని తగ్గిస్తానని సోవియట్ ప్రభుత్వంచేసిన ప్రకటన అమలు జరిగితే అంచాల హర్షనీయమైన చర్య అవుతుందనీ, నిరాయుధీకరణ విషయంలో అభివృద్ధిని సూచించే చర్య అవుతుందనీ అమెరికా అధ్యక్షుడు ఐసెన్‌హోవర్ పత్రికా విలేఖరుల సమావేశంలో అన్నారు.

అయితే, సోవియట్ ప్రభుత్వం చేసిన ప్రకటనను మించి దీనిసంగతి అమెరికాప్రభుత్వానికేమీ తెలియదన్నారు.

అందువల్ల అమెరికా ప్రభుత్వ విధానాలు అమెరికా అవసరాలనుబట్టి నిర్ణయించుకోవలసినవే అని అన్నారు.

### ఈజిప్టు పొరపాటు చేసిందట

చైనా ప్రజా రిపబ్లిక్ ప్రభుత్వాన్ని గుర్తించడంలో ఈజిప్టు పొరపాటు చేసిందని ఆయన విమర్శించారు. కాని, ఒక దేశంచేసే ఒక పనిని బట్టి ఆదేశంతో అమెరికాకున్న స్నేహం చెడిపోవడంగాని, దానితో కలిసి ఒక సమాన లక్ష్యాన్ని సాధించాలనే కృషి కున్నగిలడంగాని జరిగి లేదు.

# కొత్త రాష్ట్రాలకు ప్రధానోద్యోగులు ఆగస్టు మాసాంతానికి నియామకం

(విశాలాంధ్ర విలేఖరి)

కర్నూలు, మే 23

రాష్ట్రాల పునర్విభజన తర్వాత కొత్త రాష్ట్రాలకు ప్రభుత్వ కార్యదర్శులూ పోలీసు ఇన్‌స్పెక్టరు జనరలూ మున్నగు ప్రధానోద్యోగులన్నింటినీ భారతదేశం మొత్తంమీద ఆగస్టు నెలాఖరుకే నియమిస్తారని ఇక్కడ అధికారపూర్వకంగా తెలియవచ్చింది.

ఉద్యోగుల పంపిణీ, ఆస్తి అప్పుల విభజనా మున్నగునవికూడా ఆగస్టు మాసాంతానికి పూర్తికాగలవు. కిందటి వారం ఢిల్లీలో దక్షిణాది రాష్ట్రాల, పశ్చిమరాష్ట్రాల ప్రధానకార్యదర్శులు జరిపిన సమావేశంలో ఈ సిఫార్సు చేశారు ఈ సిఫార్సును కేంద్ర ప్రభుత్వం ఆమోదించినట్లు తెలుస్తోంది.

### బళ్లారి భవితవ్యం

#### మైసూరు కాంగ్రెసు నాయకుని ప్రకటన

బళ్ళారి, మే 22

మైసూరు కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ ఎస్. చన్నయ్య, ఇటీవల బళ్లారి ఉపఎన్నికల ఫలితాలను బట్టి బళ్లారి భవితవ్యం తేల్చాలని శ్రీ సంజీవరెడ్డిగారు చేసిన ప్రకటనను విమర్శిస్తూ, ఈ పోటీ ఇద్దరు వ్యక్తుల మధ్య తప్పితే రాజకీయ నినాదాలతో మాత్రంకాదన్నారు. దీనిని ఇటీవలి పశ్చిమ బంగాల్ ఉపఎన్నికతో పోల్చరాదని అన్నారు. "ఆ ఎన్నిక బీహారు - బెంగాల్ విలీనీకరణ సమస్యపై కాంగ్రెసు - కమ్యూనిస్టు పార్టీల మధ్య జరిగింది. బళ్లారి ఎన్నికలలో కాంగ్రెసు ఏమీ జోక్యం కలుగ చేసుకోకపోడం లేదు. అదిఏదంగానే ఆంధ్ర కాంగ్రెసువారుకూడా ఈ ఎన్నికలలో జోక్యం కల్గజేసుకోకుండా ఉండడం అవసరం"

#### బళ్ళారి ఆంధ్ర కాంగ్రెసు నాయకుని ప్రకటన

బళ్ళారి జిల్లా (ఆంధ్ర) కాంగ్రెసు కమిటీఅధ్యక్షుడు శ్రీ టి.జి.తిమ్మయ్య శెట్టి ఒక ప్రకటనచేస్తూ, బళ్ళారి ఉపఎన్నికల ఫలితాలనుబట్టి బళ్ళారి భవితవ్యం నిర్ణయించాలని శ్రీ సంజీవరెడ్డి చేసిన సూచనను బలపరిచారు.

మైసూరు శాసనసభ్యుడు, ఆంధ్రుడు అయిన శ్రీ గంగప్ప బళ్లారి సమస్యపైనే తన సభ్యత్వానికి రాజీనామాయిచ్చాడనీ, అందుచేత ఈపోటీ ఆ సమస్యపైనేననీ స్పష్టం చేశారు. శ్రీ గంగప్ప మైసూరు ప్రభుత్వ పరిపాలన క్రింద ఎన్నో యిబ్బందులు పడుతూ ఈఎన్నికలలో పోటీచేస్తున్నారని అన్నారు.

### ఖర్గపురం రైల్వే వర్క్‌షాపు సమ్మె

#### కేంద్ర రైల్వేశాఖ జోక్యం చేసుకోవాలని విజ్ఞప్తి

కలకత్తా, మే 22

పశ్చిమ బెంగాల్ శాసనసభ కమ్యూనిస్టు నాయకుడు శ్రీ జ్యోతిబాసు మరి 14 మంది ట్రేడ్‌యూనియన్ నాయకులు నేడు ఒక సంయుక్త ప్రకటనలో ఆగ్నేయ రైల్వేలో పరిస్థితి రోజురోజుకు దిగజారుతోందని అందుచేత రైల్వే మంత్రివర్గం కలుగ చేసుకొని గౌరవప్రదమైన రాజీని సూచించాలని హెచ్చరించారు.

112 మంది పెయింటర్లను తరగతుల వారీగా సమర్థంగా నిడదీయాలని అరెస్టయిన వారిని విడుదల చేయాలని ప్రధానంగా కోరుతున్నట్లు వీరు తెలియజేశారు.

ఖర్గపురం రైల్వే వర్క్‌షాపులో పనిచేయడానికి వెళ్ళిన పోటీ కార్మికులను సమ్మెదారులు కొట్టారంటూ నేడు కలకత్తా రైల్వేల ప్రజాసంబంధాల శాఖ ఉద్యోగి ఒక ప్రకటన చేశారు.

ఇక్కడ సమ్మె ప్రారంభమై నేటికి 16 రోజులైంది.

ఉదయం సూర్యుడు, కోచింగ్ యార్డులలోని పనివారు పనులుచేయ నిరాకరించారు. కాని అధికారులు గట్టిగా బెదిరించడంవలన కొంతమంది పనిలోనికి వెళ్ళారు. లోకోషెడ్ సమ్మె పరిస్థితిలోమార్పు ఏమీ లేదు.

### దక్షిణకొరియా ఉపాధ్యక్ష ఎన్నిక

#### సింగ్మన్‌రీ అధికారానికి దెబ్బ

సియోల్, మే 22

దక్షిణకొరియా అధ్యక్ష, ఉపాధ్యక్ష ఎన్నిక ఫలితాలను దక్షిణ కొరియా శాసనసభ నేడు ప్రకటించింది.

అధ్యక్ష స్థానానికి సింగ్మన్ రీ, ఉపాధ్యక్ష స్థానానికి శాసన సభలో ప్రతిపక్షమయిన డెమోక్రటిక్ పార్టీ అభ్యర్థి డాక్టర్ జాన్ చాంగ్ ఎన్నికయారు. ఆగస్టు 15 న వీరిద్దరూ పదవీస్వీకారం చేస్తారు.

ఈ ఎన్నికలలో అధ్యక్షస్థానానికి కూడా డెమోక్రటిక్ పార్టీ అభ్యర్థి పోటీచేశారు. కాని పోలింగు ప్రారంభ సమయంలో ఆయన అనుమానాస్పదమయిన పరిస్థితుల్లో చనిపోయారు. ఉపాధ్యక్షఎన్నికలలోకూడాసింగ్మన్‌రీ అధికారంలోకి వచ్చినది మొదలు ఉపాధ్యక్షుడుగా ఉంటూ వచ్చిన అతను పోటీచేశాడు. కాని అతని ఓటమి తిన్నమని తేలిపోయే సరికి, ఏదో పాకుపెట్టి ఉపాధ్యక్ష ఎన్నికలు చెల్లకుండా చేయడానికి రీప్రయత్నించాడు. కాని లాభం లేకపోయింది.

### ఆసియా దేశాలతో సంఘీభావానికి రష్యాలో కమిటీ

లండన్, మే 23

ఆసియాదేశాలతో సంఘీభావాన్ని పెంపొందించేందుకు సోవియట్‌లో ఒక ప్రత్యేక కమిటీ ఏర్పడిందనిమాస్కో రేడియో ప్రకటించింది.

"శాంతి కాముకులయిన ఆసియా ప్రజలతో స్నేహాన్ని పెంచుకోవాలనే సోవియట్ ప్రజల అభిలాషకు ఈ కమిటీ ప్రజలనిదర్శనం" అని మాస్కో రేడియో వ్యాఖ్యానించింది.

### ఈజిప్టు ప్రధానికి రష్యన్ విమానం బహుమతి

కైరో, మే 22

సోవియట్ యూనియన్ బహుమతిగా పంపిన జోసు ఇంజన్ల ఇల్యూషిన్ విమానాన్ని సోవియట్ రాయబారి యూదిన్ కిస్సిలేవ్ ప్రధాని నాజర్‌కి నేడు అందజేశారు.

ఇట్టి విమానాన్నే బుల్గానిన్, క్రుశ్చేవ్‌లు ఉపయోగించే వారని అంటున్నారు. ప్రధాని నాజర్ స్వంత ఉపయోగానికి ఈ విమానాన్ని ఇచ్చారు.

# ఎన్నికలలో జరిగే అవకతవకలు:

## రాజ్యసభలో సభ్యుల విమర్శ

న్యూఢిల్లీ, మే 22

ప్రస్తుతం పార్లమెంటు ఆమోదానికి ప్రవేశపెట్టిన ప్రజా ప్రాతినిధ్యచట్టం సవరణబిల్లులో తీవ్రమైన మార్పులుచేయనిదే ఎన్నికల్లో న్యాయం జరిగే అవకాశం వుండదని స్వతంత్ర సభ్యుడు పండిత హృదయనాథ్ కుంజ్రూ నేడు రాజ్యసభలో మాట్లాడుతూ అన్నారు.

ఎన్నికల విధానాన్ని సంస్కరించేయడానికి ఉద్దేశించిన ప్రజా ప్రాతినిధ్యం (రెండో సవరణ)బిల్లుపై నేడు మరల రాజ్యసభలో చర్చ ప్రారంభమైంది.

పండిత కుంజ్రూ మాట్లాడుతూ ఈ బిల్లు బలన లంచగొండితనానికి అవకాశం వుంటుందనీ, ధనవంతులు బలపరచిన అభ్యర్థులు గెలుపొందడానికే అవకాశం వుంటుందనీ, పేదవారు బలపరచిన అభ్యర్థులకు అన్యాయం జరుగవచ్చునని చెప్పారు. ఈవిధంగా ప్రజాస్వామికం ఫార్సుగా తయారయ్యే ప్రమాదం గలదన్నారు.

మంత్రులు తమ అధికార వ్యవహారాలకిని పర్యటనలు జరిపి ఎన్నికల ప్రచారంచేస్తే అలవాటునుకూడా ఆయన ఖండించారు. ఎన్నికలు జరిగే కాలంలో పార్టీ ప్రభుత్వాలు అధికారంలో వుండరాదన్న వాదనకు ఈ దురలవాటు అవకాశం బాగా యిస్తున్నదన్నారు.

శ్రీ పి. డి. రాజా మాట్లాడుతూ రామినేనుల్లు దాఖలు చేసినప్పటినుండి ఎన్నికల ఫలితాలు ప్రకటించేంతవరకూ అన్ని రాష్ట్రాల్లో రాష్ట్రపతి పరిపాలన వుండాలని సూచించారు.

శ్రీ యస్. యస్. సుబ్రహ్మణ్యార్ (కమ్యూనిస్టు-కేరళ) ప్రసంగిస్తూ రేడియోలో తమ తమ పార్టీల ఎన్నికల ప్రణాళికలను గురించి ప్రసారం చేసే అవకాశం అన్ని రాజకీయ పార్టీలవారికీ వుండాలన్నారు.

రైతులనై భూస్వాములు పన్నిడి, అప్పులున్నవారినై కక్షి వ్యాపారులు పన్నిడి, అలాగే కార్మికులపై యజమానులు పన్నిడి - యిలాగ ఎన్నికల్లో నిషిద్ధ చర్యలనగా బిల్లులో ఉదహరించాలని కోరారు. ఎన్నికలు సమీపించగానే ప్రజలలోని కీలాలను పరిశీలించాలన్న పేరుతో మంత్రులు పర్యటనలు సాగించి ఎన్నికల ప్రచారంచేసే వస్తువులకుకూడా పన్ను చెల్లించవలసిన అవసరం వుందన్నారు.

చర్చ పూర్తి కాకుండానే సభ వాయిదా పడింది.

మద్రాసుశాసనసభ్యుడు శ్రీ ధర్మాం పంట పోటీలో పాలఘాట్ శాసనసభ్యుడు శ్రీ రామకృష్ణ బహుమతి పొందాడు.

### ఆంధ్ర టెక్నికల్ కాలేజి

పోస్టాఫీసువీధి, పూర్ణానందంపేట విజయవాడ-2

ఓవర్సీర్స్, మరియు, డ్రాఫ్ట్స్‌మెన్‌లకు కావలసిన యింజనీరింగు లో ఆంధ్ర, మద్రాసు ప్రభుత్వములు పెట్టిన టెక్నికల్ పరీక్షలకు కూర్చుండేవారి నుండి దరఖాస్తులు కోరబడుచున్నవి. 21-6-56 తేదీని కాలేజి తెరవబడును. వివరాలకు ప్రిన్సిపాల్‌గారికి వ్రాయండి.

### కన్పడుటలేదు

నాకుమారుడు మల్లికార్జునరావు, వయస్సు 13 సం॥ లు 18 వ తేదీన చెప్పకుండా వెళ్ళిపోయినాడు. ముక్కుమీద గాయముకలదు. కోలముఖం. మొఖంపైన దేవ్రాఖ, నెమలో రుద్రాక్ష. బ్రాహ్మణులు శరీరం ప్యాసయినాడు. పైన్ షర్టులు గలదని జాడ తెలిపగ ప్రార్థన.

మల్లంపల్లి వీరభద్రరావు,
సత్యనారా